


www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 28 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 11 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ


CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మంత్రి సీతక్క భావోద్వేగం.



# కక్ష సాధించే వాడినైతే.. కుటుంబమంతా జైల్లోనే!

- -ఇవాళ అసెంబ్లీలో కూర్చుని మాట్లాడేవారు కాదు
- -ఎంపీని 16 రోజులు ఒంటరిగా బంధించారు
- -జైల్లో రాత్రి నిద్ర పోకుండా లైట్లు వేసి వేధించారు
- -పదేళ్లలో బీఆర్ఎస్ రుణమాఫీ రూ.16,908 కోట్లే
- -పది నెలల్లో రూ.20,616 కోట్లు మాఫీ చేశాం
- -పదేళ్ల పాలనను మా పది నెలలతో పోల్చండి
- -అభినందించాల్సింది పోయి కడుపులో కత్తులా?
- -కేటీఆర్ గుంటూరు తెలివితేటలు ఇక్కడొద్దు
- -పల్లెటూళ్లో చదివి సీఎం అయ్యానని నాపై అక్కసు
- -ప్రాజెక్టులు కట్టింది మీ ఫామ్ హౌస్‌ల కోసమే
- -ఎక్కడెవరు కొన్నారో నిజ నిర్ధారణ కమిటీ వేద్దామా?
- -కేటీఆర్, హరీశ్ రావులకు పార్టీ కుర్చీపై ఆశ
- -నేపాల్ తరహాలో కేసీఆర్‌ను తప్పించే కుట్ర
- -బడ్జెట్‌పై చర్చలో సీఎం రేవంత్ తీవ్ర వ్యాఖ్యలు



**హైదరాబాద్, మార్చి 27(అక్షరం న్యూస్):**
తనది కక్ష సాధించే మనస్తత్వమే అయితే మొత్తం కేసీఆర్ కుటుంబం ప్రస్తుతం చర్లపల్లి జైల్లో ఉండేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి కక్ష, పగ, ప్రతీకారాలకు పోతున్నారని బీఆర్ఎస్ నేత కేటీఆర్ చేసిన ఆరోపణలపై సీఎం తీవ్రంగా స్పందించారు. తాము నిజంగా కక్ష సాధింపునకు పాల్పడితే బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీలో కూర్చుని నోటికొచ్చినట్లు మాట్లాడేవారు కాదని వ్యాఖ్యానించారు. తనను ఉంచిన చంచల్‌గూడ జైల్లోనో, చర్లపల్లి జైల్లోనే ఉండేవారని అన్నారు. "డ్రోన్ ఎగరేస్తే రూ.500 జరిమానా విధిస్తారు. బీఆర్ఎస్ వాళ్లు అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎంపీనని కూడా చూడకుండా నన్ను చర్లపల్లి జైల్లో పెట్టారు. కరడు గట్టిన నేరగాళ్లను బంధించినట్లు బంధించారు. 16 రోజులపాటు కంటికి మనిషి కనిపించకుండా

# అసెంబ్లీలో కాగ్ రిపోర్ట్ ప్రవేశపెట్టిన భట్టి



**హైదరాబాద్, మార్చి 27(అక్షరం న్యూస్):**

తెలంగాణ అసెంబ్లీలో రేవంత్ రెడ్డి సర్కారు ఇవాళ (గురువారం) కాగ్ నివేదికను ప్రవేశపెట్టింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్‌పై కాగ్ నివేదిక సమర్పించగా దానిని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఇందులో 2023-24 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు కాగా, చేసిన వ్యయం రూ.2,19,307 కోట్లుగా చెప్పారు.గత ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు చేసినట్టు సదరు కాగ్ రిపోర్టులో వెల్లడైంది. 2023-24 ఏడాదిలో పబ్లిక్ మార్కెట్ నుంచి రూ. 49,618 కోట్ల అప్పులు తీసుకున్నట్టు కాగ్ పేర్కొంది. గత ఏడాది కాలంలో 200 శాతం %ఖీ=దీవీ% పరిధి పెరిగినట్లు తెలిపింది. పలు కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు రూ.2 లక్షల 20 వేల కోట్లని వెల్లడించింది. వేతనాల కోసం రూ.26,981 కోట్లు ఖర్చు చేసినట్టు కాగ్ రిపోర్ట్‌లో వెల్లడైంది.

ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45% సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు

## గజ్వేల్‌లో ఫార్మాసిటీ ఎందుకు పెట్టలేదు..?

బీఆర్ఎస్ సభ్యుల్ని నిలదీసిన మంత్రి కోమటిరెడ్డి



# రారెత్తిస్తున్న ఎండలు

## నేడు, రేపు తీవ్ర వడగాడ్పులు

**హైదరాబాద్, మార్చి 27(అక్షరం న్యూస్):**
రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో గురువారం ఎండ, వడగాల్పుల తీవ్రత కొనసాగింది. ప్రకాశం జిల్లా నందనమారెళ్లలో 42.4, నెల్లూరు జిల్లా కొమ్మిపాడులో 42.2, కడప జిల్లా ఒంటిమిట్టలో 42.1, కర్నూలులో 41.7, మన్యం జిల్లా సీతంపేటలో 41.4, తిరుపతి జిల్లా రేణిగుంటలో 41.3, చిత్తూరు జిల్లా కొత్తపల్లి, నంద్యాల జిల్లా రుద్రవరంలో 41 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శుక్రవారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లోని 89 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు వీస్తాయని, శ్రీకాకుళం నుంచి తిరుపతి వరకు 208 మండలాల్లో మోస్తరు వడగాడ్పులు ఉంటాయని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. శనివారం 230 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.



## అవయవ దానం బిల్లుకు ఆమోదం

ఎవరైనా అవయవాల వ్యాపారం చేస్తే...
కోటి దాకా జరిమానా, పదేళ్ల వరకు జైలు
దాతల కుటుంబాలకు ఆదుకునేందుకు
విధానం రూపొందిస్తాం: దామోదర



# ఓలా, ఉబర్‌లకు షాక్..

**హైదరాబాద్, మార్చి 27(అక్షరం న్యూస్):**
నగరాలు, పల్లెలు అనే తేడా లేకుండా వాహనాల వినియోగం పెరిగిపోతుంది. నగరాల్లో ఉద్యోగం చేసే వారికి సొంత వాహనం తప్పనిసరి. లేకపోతే బస్సులో పడి ఆఫీసుకు చేరాలంటే చాలా కష్టం. సొంతంగా వాహనాలు లేని వారు.. ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మీద ఆధారపడుతుంటారు. ఇందు కోసం ప్రత్యేకంగా ఓలా, ఉబర్ వంటి యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి. వీటిల్లో కార్, బైక్, ఆటో బుక్ చేసుకునే సౌకర్యం ఉంది. ఇక ఈ యాప్స్‌లో రిజిస్టర్ చేసుకునే డ్రైవర్ల వద్ద నుంచి ఆయా కంపెనీలు కొంత మొత్తం వసూలు చేస్తాయి. దీని వల్ల డ్రైవర్లకు నష్టం వాటిల్లుతుంది. ఈసమస్యకు చెక్ పెట్టి.. డ్రైవర్లకు మేలు చేసేందుకు కేంద్రం రంగంలోకి



## రూపాయి వెనక్కి పోతే.. వంద తెచ్చే దమ్ముంది

పరిశ్రమలు వెళ్లిపోయాయన్నది అవాస్తవం: శ్రీధర్ బాబు



# కక్ష సాధించే వాడినైతే..
# కుటుంబమంతా జైల్లోనే!

నక్సల్స్‌ను ఉంచే డిటెన్షన్ సెల్లో ఉంచారు. ఆ కోపాన్ని కూడా బిగపట్టుకున్నా తప్ప కక్ష సాధింపునకు పాల్పడలేదు. జైల్లో రాత్రంతా లైట్లు ఆన్‌లో పెట్టి ఒక్క రాత్రి కూడా పడుకోకుండా చేశారు. దీపాల వెలుగుకు బల్లులు, పురుగులు వచ్చి చేరడంతో బలవంతంగా కళ్లు మూసుకున్నా నిద్ర వచ్చేది కాదు. దాంతో పగలు చెట్టు కింద పడుకుని నిద్రపోయే వాడిని. వాళ్ల తప్పులను దేవుడే చూస్తాడని, అంతకు అంత అనుభవిస్తారని భావించి ఊరుకున్నా. నా మీద కక్ష చూపిన వారిని దేవుడే ఆసుపత్రి పాలు చేశాడు" అన్నారు. 2015లో చంచల్‌గూడ జైల్లో ఉన్నపుడు తన బిడ్డ లగ్నపత్రిక రాసుకోవడానికి బెయిలు కోసం ప్రయత్నిస్తుంటే ఢిల్లీ నుంచి న్యాయవాదులను పిలిపించి వాదనలు చేసి అడ్డుకున్నారని గుర్తు చేశారు. రాజకీయ కక్ష సాధింపులంటే మీవి కదా అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. ఇంత జరిగినా కక్ష సాధింపులకు పాల్పడకుండా విజ్ఞత ప్రదర్శించామని చెప్పారు. కేటీఆర్ సొంత పార్టీ ఆఫీసులో కొంత మందికి డబ్బులు ఇచ్చి తనను, తన కుటుంబ సభ్యులను బూతులు తిట్టించి, రికార్డు చేయించిన వారిని చెంప పగులగొట్టే శక్తి ఉన్నా సంయమనంతో వ్యవహరిస్తున్నానన్నారు. ఎవరివి కక్ష సాధింపు చర్యలో తెలంగాణ సమాజం గమనిస్తోందని వ్యాఖ్యానించారు.

గుంటూరు తెలివితేటలొద్దు

ఆ తర్వాత బడ్జెట్‌పై చర్చలో చివరగా ముఖ్యమంత్రి మాట్లాడినపుడు కూడా కేటీఆర్‌పై ఎదురుదాడికి దిగారు. ఇంగ్లిష్ అనేది భాషే తప్ప జ్ఞానం కాదన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను శాసిస్తున్న చైనా, జపాన్, జర్మనీల్లో ఉండే వారికి ఇంగ్లిష్ రాదని చెప్పారు. కేటీఆర్ నేర్చుకున్న నాలుగు ఇంగ్లిష్ ముక్కలు హోటల్‌లో ఆర్డర్ తీసుకునేందుకు, బట్టల దుకాణంలో బట్టలు అమ్మేందుకు అక్కరకు రావొచ్చరన్నారు. గుంటూరులో చదివిన తెలివితేటలు తమ వద్ద చూపించొద్దని హెచ్చరించారు. తెలుగు మీడియంలో గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని వచ్చానని, లోకల్ పరిజ్ఞానంతో పని చేస్తున్నానని చెప్పారు. గ్రామీణ ప్రాంతంలో చదువుకొని, రైతు కుటుంబం నుంచి వచ్చిన వాడు ముఖ్యమంత్రి సీట్లో కూర్చుంటే ఎందుకు కళ్లలో నిప్పులు పోసుకుంటారని ప్రశ్నించారు. ఈ ఐదేళ్ల తర్వాత రెండోసారి కూడా తామే అధికారానికి వస్తామని రేవంత్ అన్నారు. పార్టీ అధినేతగా కేసీఆర్ కుర్చీ మీద కేటీఆర్, హరీశ్ కన్నేయడం భావ్యం కాదని వ్యాఖ్యానించారు. కుటుంబంలో పెద్ద దిక్కు ఉంటేనే ఆ కుటుంబానికి గౌరవం ఉంటుందని, ఆయన్ను ఖతం చేసి కుర్చీలో కూర్చొనే పథకాలు వేయొద్దని సూచించారు. గతంలో నేపాల్ యువరాజు దీపేంద్ర తనకు పదవి ఇవ్వలేదనే కోపంతో కుటుంబంలో 8 మందిని ఏకే 47తో కాల్చేశారని, అలాంటి పరిస్థితులు రాష్ట్రంలో రాకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి స్పీకర్‌ను కోరారు. రాష్ట్రంలో ఏ ఊరిలో పంట పండినా అది కాళేశ్వరం నీటితోనే పండిందని చెప్పే స్థాయిలో తప్పు ప్రచారం చేస్తున్నారని సీఎం మండిపడ్డారు.

పదేళ్ల పాలనతో బేరీజు వేయండి

లక్ష రూపాయల రుణ మాఫీ చేయడానికి కేసీఆర్ నాలుగేళ్ల సమయం తీసుకున్నారని రేవంత్ అన్నారు. అంతా చేసి రూ.16,143 కోట్లు మాత్రమే మాఫీ చేశారని చెప్పారు. వడ్డీ పక్కనబెడితే కేసీఆర్ చేసిన మాఫీ రూ.13,514 కోట్లు మాత్రమే అని చెప్పారు. వీళ్లు తమను రుణమాఫీ చేయలేదని మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పది నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం 25,35,964 మంది రైతులకు రూ.20,616,89 కోట్లు మాఫీ చేసిందని ప్రస్తావించారు. పదేళ్లలో బీఆర్ఎస్ ఎంత మాఫీ చేసింది? పది నెలల్లో కాంగ్రెస్ ఎంత మాఫీ చేసింది? చూడాలన్నారు. బీఆర్ఎస్ ఎగ్గొట్టిన రైతుబంధు రూ.7,625 కోట్లు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక చెల్లించామని చెప్పారు. రూ.4,666.59 కోట్లు రెండో విడత రైతు భరోసా అందించామని, రైతు భరోసాను రూ.10 వేల నుంచి రూ.12 వేలకు పెంచామని తెలిపారు. వరి వేస్తే ఉరి అని చెప్పిన వాళ్లు ఫామ్ హౌస్‌లో పండిన వడ్లను క్వింటాల్ రూ.4,500 చొప్పున కావేరి సీడ్స్ కు అమ్ముకున్నారని ప్రస్తావించారు. దొర వడ్లకు వచ్చిన ధర రైతులకు ఎందుకు రాలేదన్నారు. సన్న బియ్యం పండించే రైతులకు రూ.11 వేల కోట్ల బోనస్ ఇచ్చామని చెప్పారు. ఉచిత కరెంట్ కాంగ్రెస్ పేటెంట్ అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేనివి తాము పది నెలల్లో చేస్తే అభినందించాల్సింది పోయి కడుపులో కత్తులు పెట్టుకుని తిరుగుతున్నారని వ్యాఖ్యానించారు.

నా మీద కోపం ఉండొచ్చు కానీ

కుర్చీని లాక్కున్నందుకు కేసీఆర్‌కు తన మీద కోపం ఉండొచ్చు కానీ మంచి పనులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన అభినందించవచ్చు కదా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 16 మంది ముఖ్యమంత్రుల హయాంలో తెలంగాణ ప్రాంత అప్పు రూ.90,160 కోట్లు అయితే, కేసీఆర్ హయాంలో పదేళ్లలో రూ.6,69,257 కోట్ల అప్పు చేశారన్నారు. ఇవి కాక, రూ.40,154 కోట్ల బిల్లులు చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టారని చెప్పారు. మొత్తం కలిపితే రూ.8,19,151 కోట్లు ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పదిహేను నెలల్లో చేసిన అప్పు రూ.1,58,041 కోట్లు అని, అందులో రూ.88,591 కోట్లు పాత అప్పు, రూ.64,768 కోట్లు వడ్డీలు అని వివరించారు. 15 నెలల్లో తమ ప్రభుత్వ నిర్వహణకు చేసిన నికర అప్పు రూ.4,682 కోట్లు మాత్రమే అని స్పష్టం చేశారు.

కాళేశ్వరం కట్టకపోయినా

గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టకపోయినా నీరు తరలించేందుకు అవకాశం ఉందని రేవంత్‌రెడ్డి చెప్పారు. లక్ష కోట్లు కొల్లగొట్టిన ప్రాజెక్టు లేకపోయినా తెలంగాణకు నీళ్లు ఇవ్వవచ్చన్నారు. ప్రాజెక్టుల దగ్గర బీఆర్ఎస్ నాయకులు వందల ఎకరాలు కొనుగోలు చేశారని చెప్పారు. కొండపోచమ్మ నుంచి ఎర్రవెల్లి ఫాంహౌసకు కాలువ తీసి నీరు తరలించారని తెలిపారు. ప్రాజెక్టులు కట్టిందే ఫాంహౌసలకు నీరు పారించడానికని సీఎం ఆరోపించారు. ఏ ప్రాజెక్టుల వద్ద ఎవరికి భూములు, ఫాంహౌసలు ఉన్నాయో నిజ నిర్ధారణ కమిటీతో విచారణ జరిపేందుకు సిద్ధమా? అని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. కాంగ్రెసేతర సభ్యులతోనే నిజ నిర్ధారణ కమిటీ వేద్దామని సూచించారు. ఫాంహౌసల చుట్టూ తవ్విన కాలువల వివరాలు బయట పెట్టాలా? అని ప్రశ్నించారు. లగచర్లలో ఎకరానికి రూ.20 లక్షల పరిహారం ఇచ్చామని, బీఆర్ఎఎస్ మాజీ ఎమ్మెల్యే అక్కడి ప్రజల్ని రెచ్చగొట్టి దాడులకు ఉసిగొల్పారని ఆరోపించారు. అధికారుల్ని కొట్టండి, చంపండి, కేటీఆర్, హరీశ్ చూసుకుంటారని బహిరంగ ప్రకటనలు చేశారని అన్నారు. అత్యంత అవినీతి జరిగిన కాళేశ్వరం ప్రాజెక్టు మీద ఏకసభ్య కమిషన్ విచారణ జరుగుతోందని చెప్పారు. విద్యుత్ ప్రాజెక్టుపై జరిగిన మోసం మీద కమిషన్ నివేదిక వచ్చిందని తెలిపారు. కాళేశ్వరంపై విజిలెన్స్ నివేదిక వచ్చిందని, వచ్చే సమావేశాల్లో సభలో ప్రవేశపెడతామని ప్రకటించారు. కామారెడ్డిలో కేసీఆర్‌ను ఓడించారంటే ఎంత ఆగ్రహం ఉందో అర్థం చేసుకోవాలన్నారు. తెలంగాణ జాతిపిత అని చెప్పుకున్న కేసీఆర్‌ను ఓడించి సామాన్యుడికి పట్టం కట్టారని ప్రస్తావించారు. కేటీఆర్ పది సంవత్సరాలు ఐటీ మంత్రిగా దావోస్ వెళ్లి రూ.20 వేల కోట్లు పెట్టుబడులు తెస్తే తాను పది నెలల్లో 2 లక్షల 20 వేల కోట్లు పెట్టుబడులు తెచ్చానని సీఎం తెలిపారు.

# అవయవ దానం బిల్లుకు ఆమోదం

**హైదరాబాద్, మార్చి 27(అక్షరం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర అవయవ దానం బిల్లు-2025కు అసెంబ్లీ గురువారం ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం 2011లో కొన్ని సవరణలతో సమగ్రంగా రూపొందించిన చట్టాన్నే రాష్ట్రంలో కూడా అమలు చేయాలని నిర్ణయించి, దానికి అనుగుణంగా ఈ బిల్లుకు రూపకల్పన చేశారు. దీన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశపెట్టారు. అమ్మమ్మ, నాయనమ్మ, తాతయ్యలు వారి మనుమలకు అవయవ దానం చేసేందుకు కొత్త చట్టం అనుమతి ఇస్తుందని తెలిపారు. అవయవ మార్పిడి విషయంలో ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే గతంలో రూ.5 వేల జరిమానా, 3 ఏళ్ల జైలు శిక్ష మాత్రమే ఉండేదని, ఇప్పుడు రూ.కోటి వరకు జరిమానా, 10 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందన్నారు. ఎవరైనా బ్రెయిన్ డెడ్ అయినట్లు ధ్రువీకరించే అధికారం గతంలో న్యూరో సర్జన్, న్యూరో ఫిజీషియన్లకు మాత్రమే ఉండేదని, ఇప్పుడు ఫిజీషియన్లు, సర్జన్లు, అనస్థీషయన్లకు కూడా ఆ అధికారం లభిస్తుందన్నారు. గుండె, కిడ్నీ, కాలేయంతో పాటు చర్మం, ఎముక మజ్జ(బోన్ మారో), గుండె వాల్వుల మార్పిడి కొత్త చట్టం పరిధిలోకి వస్తాయన్నారు. ఈ చట్టంతో ఇతర రాష్ట్రాల్లోని అవయవ మార్పిడి వ్యవస్థలతో తెలంగాణ అనుసంధానం అవుతుందన్నారు. ఇతర రాష్ట్రాల్లో బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి సేకరించిన అవయవాలను ఇక్కడి పేషెంట్లకు అమర్చడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. 'అవయవాలు, కణజాల సేకరణ, స్టోరేజీ కేంద్రాలు ఏర్పాటు అవుతాయన్నారు.

ఇది మెడికల్ టూరిజంకు దోహదపడుతుందని తెలిపారు. అవయవ దాతలకు ప్రోత్సాహకాలు కల్పించాలన్న సభ్యుల సూచనపై మంత్రి స్పందిస్తూ సీఎంతో చర్చించి విధానం రూపొందిస్తామని చెప్పారు. అవయవ దానం బిల్లుకు బీఆర్ఎస్, బీజేపీ సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ అవయవదానం పత్రాలపై ఎమ్మెల్యే సంతకాల కోసం అసెంబ్లీలో కార్యక్రమం నిర్వహించాలని, మొదట తానే సంతకం చేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో 3,724 మంది అవయవ మార్పిడి కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఈ బిల్లు వారికి ఎంతో ఊరటనిస్తుందన్నారు. ప్రభుత్వం అవయవ దాతల అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని సూచించారు. ఆ దాత కుటుంబానికి ఉచితంగా ఆరోగ్య బీమా కల్పించాలని, పేద కుటుంబమైతే ఇందిరమ్మ ఇల్లు, పిల్లలకు గురుకుల పాఠశాలలో సీటివ్వాలని కోరారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదినారాయణ మాట్లాడుతూ అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మిత్రసేన కిడ్నీ వ్యాధి బారినపడినప్పుడు తన కిడ్నీ ఇచ్చేందుకు సిద్ధపడినా.. నిబంధనల వల్ల కుదర్లేదన్నారు. బీజేపీ ఎమ్మెల్యే హరీశ్‌బాబు మాట్లాడుతూ అవయవాల వ్యాపారాన్ని కట్టడి చేయడానికి నిఘా అవసరమన్నారు.

# ఓపెన్ స్కూల్ థియరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు....

**అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**
**ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షల నిర్వహణ..**
**ఓపెన్ స్కూల్ థియరీ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్..**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 27 (అక్షరంన్యూస్)

తెలంగాణ ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

గురువారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు నిర్వహించే పదవ తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలకు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని అన్నారు.

ఖమ్మం జిల్లాలో ఓపెన్ పదవ తరగతి పరీక్షలు రాసే 655 మంది అభ్యర్థులకు 4 పరీక్షా కేంద్రాలు, 898 మంది ఇంటర్ అభ్యర్థులకు మరో 4 పరీక్షా కేంద్రాలను జిల్లా కేంద్రంలో సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షల పర్యవేక్షణకు 8 సిట్టింగ్ స్క్వాడ్, 2 ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షా కేంద్రాల లోపలికి సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ఎవరికి అనుమతి లేవని అదనపు కలెక్టర్ తెలిపారు.

పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ గది నందు సీసీ కెమెరా ఏర్పాటుకు జిల్లా విద్యాశాఖ అధికారి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ నుంచి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నా పత్రాల తరలింపుకు తగిన బందోబస్తు కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద బి.ఎన్.ఎస్. 163 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాలకు సమీపంలోని జిరాక్స్ షాపులు మూసి వేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.



ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఏఎన్ఎం అత్యవసర మందుల కిట్, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో అందుబాటులో ఉండాలని అన్నారు. పరీక్ష సమయానికి అనుగుణంగా బస్సులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని తెలిపారు. త్రాగునీటి సరఫరా, పరీక్షా కేంద్రాల వద్ద పారిశుధ్య నిర్వహణ పనులను మున్సిపల్ అధికారులు చేపట్టాలని అన్నారు.

పరీక్షలకు సంబంధించిన సమాధాన పత్రాలు పోస్టల్ శాఖ ద్వారా డి.ఆర్.డి.సి. సెంటర్ కు పంపేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులంతా సమన్వయంతో పని చేసి పరీక్షలను ప్రశాంత వాతావరణం లో నిర్వహించాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర వర్మ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, ఓపెన్ స్కూల్ జిల్లా కన్వీనర్ పాపారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రూపాయి వెనక్కి పోతే.. వంద తెచ్చే దమ్ముంది

హైదరాబాద్, మార్చి 27:
తెలంగాణ నుంచి పరిశ్రమలు తరలిపోయాయన్న ప్రతిపక్షాల ఆరోపణల్లో వాస్తవం లేదని మంత్రి శ్రీధర్‌బాబు కొట్టిపారేశారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల్లో ఒక్క రూపాయి వెనక్కి పోయినా.. వంద రూపాయలు తెచ్చే దమ్ము, ధైర్యం తమ ప్రభుత్వానికి ఉందని వ్యాఖ్యానించారు. రాష్ట్రం నుంచి పరిశ్రమలు వెళ్లిపోతున్నాయంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి తప్పుబట్టారు. పోర్టు పరంగా అవసరమైన సంస్థలు తెలంగాణకు రావాలనడం సరైంది కాదన్నారు.

ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఒకటి తర్వాత మరొకటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ ఎన్నికల హామీలు అమలు చేసే.. వచ్చే ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలోకి వెళ్తామని.. లేదంటే తమది కాంగ్రెస్ ప్రభుత్వమే కాదన్నారు. 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది పాలన, ఇప్పటి కాంగ్రెస్ మొదటి ఏడాది పాలనపై బేరీజు వేద్దామా అని ప్రశ్నించారు.

# అసెంబ్లీలో కాగ్ రిపోర్ట్ ప్రవేశపెట్టిన భట్టి

రూ49,977 కోట్లుని స్పష్టం చేసింది.ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45% సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు రూ49,977 కోట్లుని స్పష్టం చేసింది.

2023-24లో స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు రూ.76,776 కోట్లు చెల్లింపులు జరిగాయని, 11% పెరుగుదల స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం నిధుల పెంపుదలగా చెప్పింది. 2022-24లో ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ.53,144 కోట్లుగా కాగ్ వెల్లడించింది. బడ్జెట్ అంచనాలో 79 శాతం వ్యయం అయిందని, ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చు కాగా, ఇది రూ.1,11,477 కోట్లుగా కాగ్ నివేదికలో వెల్లడైంది.

# గజ్వేల్‌లో ఫార్మాసిటీ ఎందుకు పెట్టలేదు..?

**హైదరాబాద్, మార్చి 27(అక్షరం న్యూస్):**

గత ప్రభుత్వ హయంలో ఫార్మా సిటీ పేరుతో రైతుల్ని బెదిరించి భూములు లాక్కున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఫార్మా సిటీ పేరుతో నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని, దానికి వ్యతిరేకంగా తామే పోరాటం చేశామని చెప్పారు. గజ్వేల్‌లో ఫార్మాసిటీ ఎందుకు పెట్టలేదని బీఆర్ఎస్ సభ్యుల్ని మంత్రి ప్రశ్నించారు. గతంలో ఎన్ కన్వెన్షన్ సెంటర్ ఎఫ్‌టీఎల్‌లో ఉందన్న హరీశ్‌రావు.. వారి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఆ విషయం గురించి ఎక్కడా మాట్లాడలేదని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్ కన్వెన్షన్‌ను తొలగించిందని చెప్పారు. హైడ్రాను విమర్శించడం సరికాదన్నారు. నల్లగొండ ప్రజల నీటి కష్టాలు తొలగించేందుకు మూసీ ప్రక్షాళన చేపడితే విపక్షాలు అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు.

# ఓలా, ఉబర్‌లకు షాక్..

దిగనుంది. ఓలా, ఉబర్‌లకు పోటీగా కొత్త యాప్ తీసుకురాబోతుంది. ఆ వివరాలు..

ఓలా, ఉబర్‌ల దోపడికి చెక్ పెట్టి.. డ్రైవర్లకు లాభం చేకూర్చేందుకు గాను కేంద్ర ప్రభుత్వం.. సహకార్ టాక్సీని తీసుకురాబోతున్నట్లు.. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్ వేదికగా ప్రకటించారు. ఈ సహకార్ టాక్సీ యాప్ కూడా ఓలా, ఉబర్‌లా మాదిరి రైడ్ సర్వీస్‌లను అందిస్తుందని.. తెలిపారు. టూ వీలర్స్, టాక్సీలు, ఆటోలు ఈ యాప్‌లో రిజిస్టర్ చేసుకోవచ్చని అమిత్ షా తెలిపారు. అంతేకాక ఈ సహకార్ టాక్సీ యాప్.. ఓలా, ఉబర్‌లా మాదిరి డ్రైవర్స్ దగ్గర నుంచి ఎటువంటి రుసుము వసూలు చేయదని.. మొత్తం వారికే చెల్లిస్తామని తెలిపారు.

సాధారణంగా ఓలా, ఉబర్ వంటి కంపెనీలు.. కస్టమర్ నుంచి తీసుకున్న ఛార్జీలో భారీగా కోత విధించి.. మిగతా డబ్బును డ్రైవర్లకు, రైడర్లకు చెల్లిస్తున్నాయి. దీనిపై డ్రైవర్లు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కార దిశగా ఆలోచించిన కేంద్ర.. సహకారీ టాక్సీ యాప్‌ను తీసుకువచ్చింది. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. "మా నినాదం సహకార్ సే సమృద్ధి. అయితే దీన్ని కేవలం నినాదాలకే పరిమితం చేయము. దీన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నాము. ఈ సహకార్ యాప్ తయారీ కోసం.. మా ప్రభుత్వం మూడున్నర సంవత్సరాలుగా అవిశ్రాంతంగా కృషి చేసింది. డ్రైవర్లకు లాభాలు అందించే ఈ యాప్‌ను త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నాము" అని చెప్పుకొచ్చారు.

ఓలా, ఉబర్‌లలో ఛార్జీలు వేర్వేరుగా ఉంటాయి. అలానే మనం వినియోగించే మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్‌ని బట్టి కూడా రైడ్ ఛార్జీలు మారుతుంటాయి. తాజాగా రైడ్ బుకింగ్ అనే అంశం.. ఐఫోన్ లేదా ఆండ్రాయిడ్ ఫోన్‌లలో బుక్ చేసుకుంటున్నారా అనే దాని ఆధారంగా కూడా రైడ్ ఛార్జీలు మారుతున్నాయని నివేదికలు వెల్లడించాయి. దాంతో సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సీసీపీఏ) ఓలా, ఉబర్‌లకు నోటీసులు జారీ చేసింది.

అయితే ఈ ఆరోపణలను ఓలా ఖండించింది. ప్లాట్‌ఫామ్ ఆధారితంగా ధరలు మారతాయనే దాన్ని తోసిపుచ్చింది. "మా కస్టమర్లందరికీ మేము ఒకే విధమైన ధరలు అందిస్తున్నాం. సెల్‌ఫోన్ ఆధారంగా ధర నిర్ణయించడం లేదు" అని వెల్లడించింది. అలానే ఉబర్ కూడా ఈ ఆరోపణలను ఖండించింది. అయితే.. ఇప్పుడు ఏకంగా కేంద్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక యాప్‌ను తీసుకురానుండటంపై ఉబర్, ఓలాలకు షాక్ అనే చెప్పవచ్చు.

## మంత్రి సీతక్క భావోద్వేగం.. అసలు కారణమిదే..

మహబూబాబాద్ :
మంత్రి సీతక్క భావోద్వేగానికి గురయ్యారు. తన భర్త, ఆదివాసీ లిబరేషన్ టైగర్ వ్యవస్థాపకుడు కుంజా రాము 20వ వర్ధంతి సభ ఇవాళ(గురువారం) జరిగింది. ఈ సభలో సీతక్క భావోద్వేగానికి గురయ్యారు. అరుణోదయ విమలక్కను హత్తుక్కుని మంత్రి సీతక్క కంటతడి పెట్టుకున్నారు. కొత్తగూడ మండలం మోకాలపల్లి గ్రామంలో ఈ సంఘటన జరిగింది. సీతక్క కంటతడి పెట్టడంతో మంత్రి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఓదార్చారు. అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మూలమని అన్నారు. అమరవీరుల త్యాగాలను గుర్తుంచుకోవాలని మంత్రి సీతక్క తెలిపారు.

# రాజ్యసభ దృష్టికి టీడబ్ల్యూజేఎఫ్ వినతి..

**జర్నలిస్టుల రైల్వేపాస్ ల పునరుద్ధరణ ను ప్రస్తావించిన ఎంపీ వద్దిరాజు**
**ఈనెల 24న రవిచంద్రకు టీడబ్ల్యూజేఎఫ్ వినతిపత్రం**
**రైల్వేమంత్రి అశ్వనీవైష్ణవ్ కు ఎంపీ వినతిపత్రం**
**సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 27( అక్షరంన్యూస్)

న్యూఢిల్లీబీతెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ విజ్ఞప్తిని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభ దృష్టికి గురువారం తీసుకెళ్లారు. రైల్వేలో కరోనా ముందు వరకు జర్నలిస్టులకు ఇచ్చిన 50% రాయితీని పునరుద్ధరించాల్సిందిగా ఎంపీ కోరారు. ఈ మేరకు టీడబ్ల్యూజేఎఫ్ ఈనెల 24వ తేదీన రాజ్యసభ, లోక్ సభ ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, రామసహాయం రఘురాంరెడ్డిలకు ఆన్ లైన్ లో వినతిపత్రాలు పంపింది. ఈ విషయమై పార్లమెంటులో ప్రస్తావించడంతో పాటు రైల్వే శాఖ మంత్రి దృష్టికి సైతం తీసుకువెళ్లాల్సిందిగా టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఫోన్ లో విన్నవించింది. దీనిపై ఇరువురు ఎంపీలు సానుకూలంగా స్పందించారు. కచ్చితంగా పార్లమెంటు దృష్టికి జర్నలిస్టుల రైల్వే పాస్ ల విషయాన్ని తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభలో గురువారం ప్రస్తావించారు. ఆ వెంటనే రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు సైతం వినతి పత్రం అందజేశారు. గతంలో అక్రిడేటెడ్ జర్నలిస్టులకు రైల్వేలో 50% రాయితీపై ప్రయాణించే సౌకర్యం ఉండేదని, దానిని కోవిడ్ లాక్ డౌన్ సందర్భంగా నిలిపివేశారని తెలిపారు. తిరిగి రైలు రాయితీని పునరుద్ధరించాలని కోరారు. జర్నలిస్టులలో చాలా వరకు తక్కువ,మధ్య తరగతి ఆదాయ వర్గాలకు చెందిన వారేనని,తమ విధి నిర్వహణలో భాగంగా ప్రతినిత్యం రైళ్లలో ప్రయాణాలు చేస్తుంటారన్నారు. కోవిడ్ కారణంగా ఎత్తేసిన రాయితీ పథకాన్ని తిరిగి ప్రవేశపెడుతూ వారిపై ఆర్థిక భారం పడకుండా సాయం చేయాల్సిందిగా రైల్వే మంత్రిత్వ శాఖను కోరారు. రైలు ప్రయాణాల సందర్భంగా గతంలో మాదిరిగా 50% రాయితీని పునరుద్ధరించాల్సిందిగా పాత్రికేయులు,వారి సంఘాలు మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తుండడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా సమాజానికి



తమ విలువైన సేవలందిస్తున్న జర్నలిస్టులకు రైల్వే టిక్కెట్లలో 50% రాయితీ కల్పించడమనేది సమంజసం, సముచితమని ఎంపీ రవిచంద్ర చెప్పారు. అలాగే, రాజ్యసభలో మాట్లాడిన తర్వాత ఎంపీ వద్దిరాజు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను పార్లమెంటులోని ఆయన ఛాంబర్ లో కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఆయన వెంటనే సానుకూలంగా స్పందిస్తూ అధికారులకు తగు ఆదేశాలిచ్చారు.

# రాజీవ్ యువ వికాస్ పథకం నిరుద్యోగ యువతకు ఒక వరం..

**కాంగ్రెస్ నేత**
**పరికపల్లి శ్రీనివాస్ గౌడ్**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 27(అక్షరంన్యూస్)**
రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాస్ పథకం ను తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ కోరారు. మహిళలకు కుట్టు మిషన్లు, కిరాణం షాపు, బ్యాంగిల్ స్టోర్, బ్యూటీ పార్లర్ తో పాటు ఇతర అవకాశాలు ఉన్నాయి. పురుషులకు కూడా ఫోటో స్టూడియో, వాటర్ ఫిల్ బైక్ కు సంబంధించినవే గాక ఇంకా ఇతరత్రామైనవి చాలా ఉన్నాయి. అవి కూడా తెలుసుకొని మీరు ఏదైతే వృత్తిని ఎంచుకుంటారో, ఏదైతే వ్యాపారాన్ని చేయాలను కుంటు న్నారో ఆ వ్యాపారం పెట్టుకొని మీ కుటుంబ అభివృద్ధి కోసం పాటుపడాలని ఆశిస్తూ ఈ అవకాశాన్ని తెలంగాణ ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీలకు, క్రిస్టియన్స్ వారికి కూడ అవకాశం ఉన్నది కావున ప్రభుత్వం మనకు అవకాశం కల్పించినందుకు మనం సద్వినియోగపరుచుకోవాలని ఆశిస్తూ ప్రతి ఒక్కరూ అర్హులైన వారు ఈ దరఖాస్తు పెట్టుకొని ప్రభుత్వం నుంచి వచ్చే అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని ఆశిస్తూ మనకు ఈ అవకాశం కల్పించిన పెద్దలకు సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.


# ఉద్యమకారుడు తండ్రికి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



**ఓదెల/ పెద్దపల్లి మార్చి 27 (అక్షరంన్యూస్)**
ఓదెల మండలంలోని కనగర్తి గ్రామ పరిధిలోని కందులపల్లి సినియర్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కాంగ్రెస్ నాయకులు కందుల సదాశివు, కందుల శ్రీనివాస్ ల తండ్రి కందుల వెంకటయ్య మృతి చెందగా మృతుడు వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి మృతిడి చిత్ర పటానికి పువ్వుల మాల వేసి తమ ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, పోత్కపాలి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, తిమ్మాపూర్ మాజీ ఎంపీపీ శ్రీగిరి రంగారావు, మాజీ సర్పంచ్ లు ఆకుల మహేందర్ పుప్పాల శంకర్, కనగర్తి మాజీ ఎంపీటీసీ చొప్పరి సరమ్మ రాజయ్య ముదిరాజ్, నీటి సంఘం మాజీ అధ్యక్షులు కోట సత్యనారాయణ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కొట్టే దేవేందర్, మాజీ ఎంపీటీసీ లు నిర్ల శ్రీనివాస్, హనుమంతరావు, నాయకులు పరిపాటి రమణారెడ్డి, దొడ్ల బాపురావు, కందుల అశోక్, కాశిరెడ్డి మహేందర్ రెడ్డి, మద్దికుంట తిరుపతి, పెద్దిరెడ్డి భగవన్ రెడ్డి, మేక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న హుండి ఆదాయం 33,59 ,130






**ఓదెల/పెద్దపల్లి మార్చి 27(అక్షరం న్యూస్)**
పెద్దపల్లి జిల్లాలోనే అతి పెద్ద శైవ క్షేత్రమైన ఓదెల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థాన యొక్క హుండీ లెక్కింపు నిర్వహించారు మూడు నెలల ఆదాయం రూపాయలు 33,59,130/- వచ్చినవి మరియు 40 గ్రాముల 900 మిల్లి గ్రాములు మిశ్రమ బంగారం 7 కిలోల 200 గ్రాములు మిశ్రమ వెండి వచ్చినవి అని ఆలయ ఈవో బి సదయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి బి సదయ్య పర్యవేక్షణాధికారి కె. శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి అర్చకులు, బ్యాంకు ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది మరియు శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ కు సన్మానం

**మద్నూర్ /మార్చ్ 27 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ ను పర్టీలేజార్ షాప్ డీలర్లు శాలువా పుష్ప గుచ్చం అందించి ఘనంగా సన్మానం చేశారు. గురువారం రోజున మద్నూర్ రైతు వేదిక భవనం లో మద్నూర్, బిచ్కుంద, డోంగ్లీ, పార్టీలేజార్ షాప్ యజమానులతో మద్నూర్ ఏవో రాజు సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ పార్టీలేజార్ షాప్ యజమానులకు రైతులకు మంచి విత్తనాలు సరఫరా చేయాలని కోరారు. నకిలీ విత్తనాలు ఉంచకుండా నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచి రైతన్నలకు మేలు కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా రైతన్నలకు పెద్ద పీఠ వేసి రైతుల యొక్క 2 లక్షల రూపాయలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కు నిదర్శనం అనీ తెలిపారు. కావున రైతుల మేలు కోసం మనం అందరం రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి రైతులకు మన వంతు కలిసి కట్టుగా సహకారం అందించుదాం అనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో మూడు మండలాల పార్టీలేజార్ షాప్ యజమానులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# ఈ ఎండాకాలంలోనైనా నీటి సరఫరా జరిగేనా...





**ఈ ప్రభుత్వంలో అయినా నీటి సరఫరా**
**అందించేనా ప్రజల నీటి కష్టాలు తీరేనా...**
**ఎన్నాళ్ళు ఎన్నేళ్లు... 12 ఏళ్లయినా**
**నీటి సరఫరాలిలేదు...**
**ఉత్సవ విగ్రహం లామారిన మల్లవరం**
**వాటర్ ట్యాంక్..12 లక్షలు వృధా**
**నీరు విడుదల చేస్తే పైపులు పగిలిపోతున్నాయి..**
**అంత నాణ్యమైన పైపులు వేశారాలి'**
**ట్యాంక్ పైకి ఎక్కటానికి ఏర్పాటు చేస్తా మెట్లు పగిలిపోవడంతోలి**
**మంచం కోళ్లు అడ్డం పెట్టారులి,**
**ఇది నాణ్యతా ప్రమాణాలతో కట్టిన వాటర్ ట్యాంక్..**
**మల్లవరం గ్రామంలో నీటి ఎద్దడి..**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి తల్లాడ/ 27 (అక్షరంన్యూస్)**
నీటి ఎద్దడిని తీర్చాలని 12 సంవత్సరాలక్రితం 12 లక్షల రూపాయల వ్యయంతో ట్యాంకు నిర్మించారు, నీళ్లు వదిలితే పైపులు పగిలిపోతున్నాయని, నీటిని నింపటమే వదిలేశారు, గ్రామస్తులు ట్యాంక్ పూర్తయింది కదా తమ బాధలు తొలగిపోతాయని ఆశించారు వారి ఆశలు అడియాసలే అయ్యాయి, గత 12 ఏళ్లుగా నీటిని ఎప్పుడు విడుదల చేస్తారా అని ఎదురు చూడడమే వారికి మిగిలింది. గ్రామంలో రెండు బావులు ఉన్నాయి, ఒక భావిద్వారా గ్రామంలో నీటి సరఫరా జరిగేది భావి చుట్టూ కాంగ్రెస్ చేయడం తో నీటి జలలు తిరిగిపోయాయి, నీటి నిల్వ లేకుండా పోయింది, అధికారులు పర్సంటేజీ ల కోసం కాంక్రీట్ చేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు, మరొక బావి ఉంది దాన్ని నిండా నీళ్లు ఉంటాయి కానీ ఆ బావికి మోటర్లు అమర్చి గ్రామంలో నీటిని సరఫరా చేయొచ్చు, కానీ గ్రామస్తులు ఎన్నిసార్లు మొత్తుకున్నా అధికారులు స్పందించడం లేదు ఆ బావికి మోటర్లు అమర్చి నీటిని సరఫరా చేయడం లేదు, ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి బావికి మోటర్లు అమర్చి గ్రామంలో నీటి సరఫరా చేయాలని, వాటర్ ట్యాంక్ ద్వారా గ్రామస్తులకు నీళ్లు అందించాలని వేసవి ఎద్దడిని గుర్తించి ప్రజలకు తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు కలెక్టర్ చేతుల మీదుగా వాటర్ బాటిల్స్ పంపిణీ..

**అద్భుతంగా ప్రయాణ సేవలు అందిస్తున్న**
**ఆర్టీసీ కార్మికులకు అభినందనలు..**
**ఆర్టీసీ కార్మికులను ఆదుకోవడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంది..**
**జిల్లా కలెక్టర్ శ్రీ ముజుమ్మిల్ ఖాన్**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 27( అక్షరంన్యూస్)**
అత్యంత శ్రమతో కూడిన ఉద్యోగంలో జిల్లా ప్రజలకు ప్రయాణ సేవలందిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులందరికీ జిల్లా ప్రజల తరపున,అధికారుల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ ముజుమ్మల్ ఖాన్ గారు పేర్కొన్నారు. గురువారం ఉదయం ఖమ్మం డిపో గ్యారేజీ ఆవరణలో డిపో మేనేజర్ పి.దినేష్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఖమ్మం రీజనల్ డిప్యూటీ ఆర్ఎం మల్లయ్య గారు జిల్లా కలెక్టర్ గారికి పుష్పగుచ్చం అందించి ఆర్టీసీ కార్మికుల అందరి తరపున శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్టీసీ ఉద్యోగులకు చల్లటి నీళ్లు త్రాగేందుకు వీలుగా మిల్టన్ వాటర్ బాటిల్స్ ను పంపిణీ చేశారు. ఆర్టీసీ ఉద్యోగులను కలుసుకొని వారి అవసరాలు తీర్చేందుకు చేస్తున్న మొదటి ప్రయత్నం గా డిపోకు రావడం జరిగిందని తెలిపారు.ఆర్టీసీ ఉద్యోగులుగా కండక్టర్లు,డ్రైవర్లు తమ వృత్తిలో పడే శ్రమ తమకు తెలుసు అన్నారు.జిల్లాలోని అందరు ఉద్యోగుల మాదిరిగానే ఆర్టీసీ ఉద్యోగులను కూడా చూస్తామని పేర్కొన్నారు.గత పది సంవత్సరాలుగా ఆర్టీసీ కార్మికుల శ్రమను చాలా దగ్గరగా చూసే అవకాశం కలిగిందన్నారు.ఆర్టీసీ ఉద్యోగం అంటే సులభమైనది ఏమీ కాదని హడావుడితో కూడి బస్సు లోపల అత్యధిక ఉష్ణోగ్రతల మధ్య బాధ్యత తో చేసే ఉద్యోగం అన్నారు.ఆర్టీసీ ఉద్యోగులు శ్రమ చేస్తున్నందువల్లనే విద్యార్థులు చక్కగా చదువుకుంటున్నారని, ఉద్యోగులు,వ్యాపారులు వారి పనులు వాళ్ళు చేసుకుంటున్నారు అని పేర్కొన్నారు.ఆర్టీసీ ఉద్యోగులను ఆదుకోవడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని,ఆర్టీసీ డిపార్ట్మెంట్ పరంగా అయినా,వ్యక్తిగతంగా పిల్లల చదువుల విషయమైనా ఎప్పుడైనా తమను సంప్రదించవచ్చని తెలుపడంతో ఆర్టీసీ కార్మికులు కరతాళ ధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు.ఆర్టీసీ ఉద్యోగులు చేసే శ్రమ బయట వాళ్ళు ఎవరూ గమనించినా,గమనించకపోయినా మీరు చేసే అద్భుతమైన శ్రమ వల్లనే జిల్లా ప్రజలు సుఖంగా వారి ప్రయాణాలు చేసుకుంటున్నారని,ఉద్యోగులందరూ ఆఫీసులకు వస్తున్నారని అందువల్ల జిల్లా ప్రజలందరి తరపున ఆర్టీసీ ఉద్యోగులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.మీకే సమస్యలు ఉన్నా తమ దృష్టికి తేవాలని కలెక్టర్ గారు కోరడంతో తమకు పెన్షన్ సౌకర్యం లేదని అందువల్ల రేషన్ కార్డులు ఇప్పించాలని, అదేవిధంగా ఖమ్మం కొత్త బస్ స్టేషన్ వద్ద రోడ్డుపై ప్రయాణం ప్రమాదంగా ఉందని దాని నివారణకు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ కార్మికులకు ఇంటి స్థలాలు ఇప్పించాలని కలెక్టర్ గారిని ఆర్టీసీ కార్మికులు కోరడం జరిగింది.స్పందించిన కలెక్టర్ గారు జిల్లా యంత్రాంగం పరిధిలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని మీ సమస్యలు వ్రాతపూర్వకంగా తెలియజేయమని సూచించారు.


ఆర్టీసీ డిపోకు వచ్చి కార్మికులందరికీ మంచినీళ్లు వెంట ఉంచుకునేందుకు మిల్టన్ కంపెనీ వాటర్ బాటిల్స్ అందించి,ఆర్టీసీ కార్మికుల శ్రమ ను అభినందించిన జిల్లా కలెక్టర్ గారికి ఆర్టీసీ ఉద్యోగులందరూ హర్షధ్వానాలతో కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఖమ్మం రీజనల్ డిప్యూటీ ఆర్ఎం వి.మల్లయ్య డిపో మేనేజర్ పి.దినేష్ కుమార్ అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామిశెట్టి రామయ్య అసిస్టెంట్ మేనేజర్ (మెయింటెనెన్స్) ప్రవీణ్ కుమార్ అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్) వీరన్న,ఫైనాన్స్ సూపరింటెండెంట్ రామచంద్రుడు, డిప్యూటీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, ఖమ్మం ఆర్టీసీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఎస్ఐ ఆర్.కోటాజీ సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్పెక్టర్ అంజయ్య,ఉద్యోగులు ముత్తయ్య,రమేష్, శ్రీనివాసరావు, యమున,లలిత,జరీనా,రవి తదితరులు పాల్గొన్నారు.

# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు

**రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్**
**పెండింగ్ కమీషన్ బకాయిలు**
**ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు**
**స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా**
**ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి**
**నవంబర్ వరకు జిల్లా సమైక్య**
**భవనాల నిర్మాణం పూర్తి చేయాలి**
**సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన**
**పంచాయతీరాజ్ కార్యదర్శి**





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 27 (అక్షరంన్యూస్)**

సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. 3 నెలలు ఫింఛన్ తీసుకోని లబ్ధిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు.

స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు. స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హోటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గతంలో ఖమ్మం జిల్లాలో ఉన్న 37 ఐకేపీ కేంద్రాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుత యాసంగి సీజన్ 137 కు పెంచడం జరిగిందని అన్నారు. 2022-23 సంవత్సరానికి సంబంధించిన కమీషన్ పౌర సరఫరాల శాఖ వద్ద పెండింగ్ ఉందని అన్నారు. గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ కూడా పూర్తి కావాల్సి ఉందని అన్నారు. దివ్యాంగులను నిర్ధారించేందుకు అవసరమైన పరికరాలు ఆసుపత్రిలో ఏర్పాటుకు సహకారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, డిఈఓ. సోమశేఖర శర్మ, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్ రియాంబర్స్మెంట్ విడుదల చేయాలి

## ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

**పెద్దపల్లి టౌన్ మార్చి 27 అక్షరం న్యూస్**




ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా 4వ మహాసభలు ఎస్ఎఫ్ఐ కార్యాలయం వద్ద నిర్వహించడం జరిగింది ఈ మహాసభలకు ముందు జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ ఎస్ఎఫ్ఐ స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం జెండాను ఆవిష్కరించి ప్రారంభించుకోవడం జరిగింది ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజినీకాంత్ దామోదర కిరణ్ లు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 7,500 కోట్ల రూపాయల పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని ఒకపక్క విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు తమ సర్టిఫికెట్లు కోసం కళాశాలకు తిరుగుతున్నారని అన్నారు ప్రైవేట్ యజమాన్యాలకు రియంబర్స్మెంట్ ప్రభుత్వం మాకు చెల్లించలేదని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు రాష్ట్రంలో కేవలం రియంబర్స్మెంట్ ఆధారంగా నడిచే బడ్జెట్ కళాశాలలు దివాలా తీస్తున్నాయన్నారు వేల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని రాష్ట్రంలో రెగ్యులర్ ఎంఈఓ డీఈఓ డిప్యూటీఓ డీఈఓ పోస్టులు భర్తీ చేయాలన్నారు ప్రభుత్వ పాఠశాలలో నాన్ టీచింగ్ సిబ్బంది స్కావెంజర్ నియమించాలి ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో నివాసం ఉన్న విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచి నూతన మెనూ ప్రకారం పౌష్టికారమైన భోజనం అందించాలి పెండింగ్లో ఉన్న మెస్ బకాయిలు విడుదల చేయాలని అద్దె భవనం ఉన్న హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి ప్రభుత్వ జూనియర్ కళాశాల మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య రంగానికి 15% నిధులు కేటాయిస్తామని ఎన్నికల హామీలు ఇచ్చి అధికారంకు వచ్చినంక 7.57 కేటాయించడం సిగ్గుచేటు కొఠారి కమిషన్ ప్రకారం విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి ప్రభుత్వ యూనివర్సిటీల పరిరక్షణ కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు కళాశాలలో ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా ఇష్టానుసారంగా లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు ప్రభుత్వం చోద్యంగా చూస్తుంది పేదల నియంత్రణ చట్టం అమలు చేయాలి. అదేవిధంగా ప్రభుత్వ సంవత్సర కాలంలో రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై సమీక్ష చేయడానికి కనీసం విద్య శాఖ మంత్రిని నియమించలేదు తక్షణమే విద్యాశాఖ మంత్రి నియమించాలి మరియు నూతన విద్యా విధానం రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలి ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్ జిల్లాల ప్రశాంత్ లు పాల్గొన్నారు మరియు నాయకులు అరవింద్ ఆదిత్య అభిరామ్ సిద్ధార్థ రాజు మణిరత్నం రాజ్ కుమార్ శివ తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ .






**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 27 /అక్షరం న్యూస్-**

యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మరియు శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల ఇన్చార్జ్లు, వ్యవసాయ, సహకార, డీఆర్డీఏ, తూనికలు కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,84,502 మెట్రిక్ టన్నుల కాగా అందులో సన్నరకం 99,729 మెట్రిక్ టన్నులు మరియు దొడ్డు రకం దాన్యం వస్తుందనే అంచనాతో 144 దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అవసరాన్ని బట్టి అదనపు దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతన్న పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పనకు ఏ, బి గ్రేడ్ రకాలుగా విభజించి మద్దుతు ధర ప్రకటించినట్లు చెప్పారు. ఏ గ్రేడ్ ధాన్యం 2320, బి గ్రేడ్ రకం 2300 రూపాయలుగా మద్దుతు ధర నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ,హమాలీలు వడ దెబ్బకు గురి కాకుండా టెంట్లు, షెడ్ నెట్లు, చలువ పందిళ్ల ఏర్పాటు చేసి నీడ ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రద్దీ నియంత్రణకు వ్యవసాయ అధికారులు క్రాప్ బుకింగ్ చేసిన ప్రకారం రైతులకు టోకెన్లు జారీ చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాటుపై చెక్ లిస్టు జారీ చేస్తామని, ఆ ప్రకారం ఏర్పాట్లు చేసి ధృవీకరణ నివేదికలు అందచేయాలని చెప్పారు. మన జిల్లాకు సమీప రాష్ట్రాల నుండి దాన్యం వచ్చే అవకాశం ఉన్నందున నియంత్రణకు సరిహద్దులో 8 చెక్ పోస్టులను ద్వారా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతులు పండించిన ప్రతి దాన్యం గింజను కొనుగోలు చేయాలని చెప్పారు. కొనుగోలు చేసిన దాన్యాన్ని ఏ రోజు కారోజు ఆన్లైన్ చేసి రైస్ మిల్లులకు తరలించాలని దిగుమతిలో జాప్యం జరుగకుండా రైస్ మిల్లర్లు తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొనుగోలు ప్రక్రియపై ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. దాన్యం విక్రయాలు నిర్వహణపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలు పాటించడం వల్ల రైతులకు మంచి ధర లభిస్తుందని, వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించు విధంగా రైతులను సన్నద్ధం చేయాలని చెప్పారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సెంటర్ ఇన్చార్జిపైనా, మిల్లర్లపైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రైతు విక్రయాలు నిర్వహణకు వచ్చునపుడు ఆధార్, బ్యాంకు, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్సు వెంట తెచ్చుకోవాలని చెప్పారు.రైతు యొక్క ఆధార్ కార్డుకు లింక్ అయిన మొబైల్ నెంబర్ కు వచ్చే ఓటీపీ ఆధారంగా రైతు యొక్క రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని, గన్నీ సంచులు కూడా సిద్ధంగా ఉంచాలని, ఆన్లైన్ చేసిన రైతులకు మాత్రమే గన్ని సంచులు ఇవ్వాలని చెప్పారు. గన్నీ సంచులు తీసుకున్న రైతుల వివరాలను రిజిష్టరులో నమోదులు చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలియన్లు, మాయిశ్చర్స్ సిద్ధంగా ఉంచాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల వద్ద బ్యానర్లలో రైతులకు తెలియజేసే విధంగా ఎం ఎస్ పి వివరాలు, నాణ్యత ప్రమాణాలు అధికారులను సంప్రదించవలసిన వివరాలు తెలియపరచాలి. సన్న వడ్ల కౌంటర్ మరియు దొడ్డు వడ్ల కౌంటర్ బ్యానర్లను ప్రదర్శించాలి. ధాన్యం విక్రయించే సమయంలో రైతులు మంత్ర ఐరిస్ స్కానర్ ద్వారా మాత్రమే కొనుగోలు పూర్తి అవుతుందని, డేటా ఎంట్రీ పూర్తి చేసేటప్పుడు రైతు కచ్చితంగా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. తూకపు బాట్లు తనిఖీ చేసి సీల్స్ వేయాలని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. సీఎంఆర్ 2024-25 ఖరీఫ్ సంబంధించి డెలివరీలను సకాలంలో చేయు విధంగా రైస్ మిల్స్ ను తనిఖీ చేసి నివేదికలు అందించవలసిందిగా పౌరసరఫరాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ధాన్యం మద్దతు ధర, నాణ్యతా ప్రమాణాలకు సంబంధించిన గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, డిఆర్డిఓ విద్యచందన , పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాథ్, పౌర సరఫరాల అధికారి రుక్మిణి, డిసిఓ కుర్షీథ్ , వ్యవసాయ అధికారి బాబురావు , జిసిసి మేనేజర్ విజయకుమార్ , తూనికలు కొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి నరేందర్, రెస్ మిలర్ అసోసియేషన్ నుండి ఆనందరావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నాడు.

## జే.వి.ఆర్ ఓసి వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన ఉద్యోగులకు ఐ.ఎన్.టి.యుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ అభినందనలు.



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 27 /అక్షరం న్యూస్ -**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జే.వి.ఆర్ ఓసి లో 2024 - 2025 ఆర్థిక సంవత్సరంలో యాజమాన్యం నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 112 లక్షల టన్నులను సాధించిన సందర్భంగా జే.వి.ఆర్ ఓ సి లో విధులు నిర్వహిస్తున్న సూపర్వైజర్స్ , పర్మినెంట్ ఉద్యోగులకు , కాంట్రాక్ట్ ఉద్యోగులకు సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ( ఐ.ఎన్.టి.యు.సి ) తరపున అభినందనలు తెలిపిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మరియు ఐఎన్టియుసి బృందం. వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ సింగరేణి 11 ఏరియాలలో ఎక్కడా లేని విధంగా సత్తుపల్లి నుండి అత్యధిక ఉత్పత్తి సాధించి చరిత్ర సృష్టించిన జే.వి.ఆర్ ఓసి ఉద్యోగులకు ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు ఐఎన్టీయూసీ యూనియన్ ఎల్లప్పుడూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ , జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ కాసర్ల సమ్మయ్య , సెంట్రల్ కమిటీ నాయకులు సకినాల సమ్మయ్య , రామారావు ( ఫిట్ సెక్రెటరీ , జె.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) , జే.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , ఐ వి రెడ్డి , రామచందర్ , దావూద్ , నరేందర్ , ఖాజా మొయినుద్దీన్ , రత్నాకర్ , కలవల శ్రీనివాస్ , పొట్టి కిరణ్ , మురళి , వెంకటస్వామి , జనగామ శ్రీనివాస్ , షట్రక్ బాబు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మెండు రాజమల్లుకు, టి. పి. సి. సి. రాష్ట్ర కన్వీనర్ యాస యుగేందర్, ఐ. ఎల్. పి. ఎ. రాష్ట్ర సభ్యులు మారపాక రమేష్ కుమార్ శుభాకాంక్షలు.



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం లీగల్ / మార్చ్ 27/అక్షరం న్యూస్ -**

హైకోర్టు ఉత్తర్వుల మేరకు కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని మెండు రాజమల్లు స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గా కొత్తగూడెంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఐ. ఎల్. పి. ఎ.రాష్ట్ర బాధ్యులు మారపాక రమేష్ కుమార్, టిపిసిసి రాష్ట్ర కన్వీనర్ యుగంధర్ నాయుడు మెండు రాజమల్లును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐ. ఎల్. పి. ఎ. నాయకులు చిన్నికృష్ణలు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహావిష్కరణ...

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 27 (అక్షరంన్యూస్)**

తల్లాడ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో బిల్లుపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ ది.29.03.25 శనివారం సాయంత్రం బిల్లుపాడు గ్రామంలో కీ"శే"జక్కంపూడికృష్ణమూర్తి గారి విగ్రహ ఆవిష్కరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తుమ్మల నాగేశ్వర్ రావు ముఖ్య అతిథిగా విచ్చేయుచున్నారు.అలాగే తుమ్మల నాగేశ్వరావు ని 29వ తారీకు మధ్యాహ్నం మూడు గంటలకి వైరా రోడ్ లోగల జిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ నుండి భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలుకుతూ బిల్లుపాడు గ్రామానికి తీసుకువెళ్లడం జరుగుతుంది.అక్కడ జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహ ఆవిష్కరణ చేసిన అనంతరం జక్కంపూడి కృష్ణమూర్తి పేరు మీదగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు . ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## శిథిలావస్థకు చేరుకున్న హుస్నాబాద్ పశు వైద్యశాలభవనం

### బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది. నూతన భవనం నిర్మించాలని రైతులు డిమాండ్.





**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 27(అక్షరం న్యూస్ )**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పశు వైద్యశాల ఎంతో ప్రసిద్ధి చెందింది.కానీ ఇప్పుడు అది సమస్యల వలయంగా మారింది. 35 ఏళ్ల ముందు నిర్మించిన వైద్యశాల భవనం శిథిలావస్థకు చేరింది. గోడలు ఎప్పుడు పడిపోతాయో తెలియని పరిస్థితి నెలకొంది. వర్షాలకు భవనం స్లాబ్ పూర్తిగా దెబ్బతినడంతో పెచ్చులు, పెచ్చులుగా ఊడిపడుతూ ప్రమాదభరితంగా మారింది.విరిగిన తలుపులు, చెదలు పట్టిన కిటికీలతో ఆ పశువైద్యశాల అధ్వానంగా తయారైంది. బిక్కుబిక్కుమంటూ భవనంలో విధులు నిర్వహించాలంటే సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. వానకాలం వచ్చిందంటే పశు వైద్యశాల చిత్తడి చిత్తడిగా తయారవుతుంది.ఆ వర్షపు నీరు స్లాబ్ పైకప్పు భాగం నుండి లోపలికి చేరి, వైద్యశాలకు సంబంధించిన పరికరాలు, మందులు, చొప్పుజొన్నలు కూడా తడిచిపోతున్నాయి.పశు వైద్యశాల శిథిలావస్థకు చేరడంతో, ఆస్పత్రిలో నెలకొన్న వివిధ సమస్యలతో వైద్యశాల అధికారులు, సిబ్బందితో పాటు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి.రైతు మోహన్ రెడ్డి.అధికారంలో ఉన్న ప్రభుత్వమైనా స్పందించి పశు వైద్యశాలకు నూతన భవనాన్ని నిర్మించి అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

## వనం నుంచి... జనంలోకి చేరుకున్న నాగదేవత...

### పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తజనం.



**భద్రాద్రి కొత్తగూడెం,పినపాక, మార్చి27(అక్షరంన్యూస్ ):**

పినపాక మండలం జానంపేట గ్రామ ఊరి చివర ప్రధాన రహదారి పక్కన వెలసిన శ్రీ నాగులమ్మ జాతర మూడు రోజులుగా ఎంతో అంగరంగ వైభవంగా జరుగుతుంది. గురువారం నాడు గుట్ట నుండి నాగదేవత గుడికి వచ్చే కార్యక్రమం ఎంతో అంగరంగ వైభవంగా సాగింది. ఈ సందర్భంగా నాగదేవతను గోదావరి పుణ్యస్నానం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు కొనసాగాయి. అర్ధరాత్రి నాగదేవత కళ్యాణం ఎంతో అంగరంగ వైభవంగా భక్తుల నడుమ జరిగింది. కళ్యాణం అనంతరం అమ్మవారు అగ్నిగుండంలో నడిచే కార్యక్రమం నిర్వహించారు. అనేక గ్రామాల నుండి విచ్చేసిన భక్తజనం తల్లి దీవెనలు తీసుకున్నారు. శుక్రవారం భక్తులు మొక్కులు చెల్లించే కార్యక్రమం ఉంటుందని దేవరపాల కామిశెట్టి జనార్ధన్ తెలిపారు. శనివారం శ్రీ నాగదేవత గుడి నుండి గుట్టకు వెళ్లే కార్యక్రమం తో జాతర ముగుస్తుంది.

## చెత్త విభజనపై అవగాహన సదస్సు.





**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 27(అక్షరం న్యూస్ )**

హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో సిడిఎంఏ అధికారిణి హేమలత గురువారం మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు,రిసోర్స్ పర్సన్స్ కి చెత్త విభజనపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం డిఆర్ సి సి కంపోస్ట్ షెడ్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో వంద రోజుల యాక్షన్ ప్లాన్ తయారుచేసి 100% తడి, పొడి చెత్త గృహ యజమానులు ఇంటి వద్దనే వేరు చేసే విధంగా నాలుగు గ్రూపులుగా ఏర్పడి పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ ట్రేడింగ్ ఇన్వెస్ట్మెంట్ పేరుతో 57 లక్షల మోసపోయిన కేసులో సైబర్ క్రైమ్ పోలీసుల ముందంజ

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఆన్లైన్ ట్రేడింగ్ ఇన్వెస్ట్మెంట్ పేరుతో మోసపోయిన పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన ఒక వ్యక్తి ఇట్టి మోసగాళ్ళ చేతిలో చిక్కుకొని 57,13,332 రూపాయలు మోసపోయిన కేసులో పోలీసులు ముందంజ వేశారు. 57 లక్షల రూపాయల డబ్బు ఒక బ్యాంక్ అకౌంట్లో వేయగా ఆ ఎకౌంటు పేరుతో ఉన్న నిందితున్ని పట్టుకున్నారు. స్టాక్ మార్కెట్లో లాభాలు తెప్పిస్తామని సోషల్ డిజిటల్ మీడియాలో సంప్రదించిన వ్యక్తికి నమ్మి అతని ఎకౌంట్లో క్రమక్రమంగా నగదు వేస్తూ సుమారు యాభై ఏడు లక్షలు మోసపోయాడు. స్టాక్ మార్కెట్లో పరిచయం ఉన్న డిమాటు అకౌంట్ కలిగిన వారికి నిత్యం ఎవరో ఒకరు ఫోన్ చేస్తూ ఆప్షన్ ఫ్యూచర్ ఇంట్రాడే ట్రేడింగ్ల పేరుతో లాభాలు తెప్పిస్తామని తమ ఎనలిస్టుల టిప్స్ వల్ల లాభపడతారని రంగంలో దించుతారు. మెల్లమెల్లగా తొలుత కొత్త లాభాలు చూపించి ఆ తర్వాత రకరకాల పద్ధతిలో తమ సొంత ఖాతాలో ఈ డబ్బు జమ చేసుకుంటారు. అలాగే గత నవంబర్ 1న ఈ కేసు క్రైమ్ పోలీస్ స్టేషన్ డిజి,,షికా గోయల్ మేడం ఆదేశాల మేరకు మరియు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. అంబర్ కిషోర్ జా ఐపిఎస్. సూచనలతో వెంటనే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ యం.వెంకటరమణ డి.ఎస్.పి కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించినారు.ఇట్టి పరిశోధనలో డీఎస్పీ వెంకటరమణ, జె.క్రిష్ణమూర్తి ఇన్స్పెక్టర్ గారు మరియు సిబ్బంది అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడుని నపవాడి గ్రామం,రహతా మండలం,ఆహుల్యానగర్ ఓల్డ్ అహ్మద్నగర్ జిల్లా,మహారాష్ట్ర రాష్ట్రం, నందు పట్టుకొని విచారించగా అతని పేరు శుభం నవనాథ్ షెల్కేనవనాథ్ ఏకనాథ్ షెల్కే, వయస్సు: 20 సంవత్సరాలు, వృత్తి: స్టూడెంట్ :నపవాడి గ్రామం,రహతా మండలం,ఆహుల్యానగర్ ఓల్డ్ అహ్మద్నగర్ జిల్లా,మహారాష్ట్ర రాష్ట్రం, ఇతడు జల్సాలకు అలవాటుపడి సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో టెలిగ్రామ్ లో పరిచయమైన ఒక వ్యక్తికి ఇతడి పేరు మీద అకౌంట్ ఓపెన్ చేసి అకౌంట్ పాస్ బుక్ మరియు ఎ.టి.ఎం అతనికి ఇచ్చి ఇట్టి అకౌంట్ ఇచ్చినందుకు గాను నెలకు 5000 రూపాయలు కమిషన్ తీసుకుంటూ ఇలా వచ్చిన డబ్బులను అతని అవసరాలకు జల్సాలకు వాడుకుంటున్నాడు. నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ , యం.వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు.అందువల్ల ప్రజలు ఎవరు కూడా ఆన్లైన్ గేమ్స్ మరియు ట్రేడింగ్ ఇన్వెస్ట్మెంట్ , లోన్ యాప్స్ , డిజిటల్ అరెస్ట్ , మల్టీ లెవెల్ మార్కెటింగ్ , క్రిప్టో కరెన్సీ , ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్ , ఓటిపి, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ లను నమ్మి మోసపోకూడదు,మరియు సులభంగా డబ్బులు వస్తాయని నమ్మి ఎటువంటి ఆన్లైన్ యాప్స్ లో డబ్బులు ఇన్వెస్ట్మెంట్ చేయకూడదు. సైబర్ మోసాలకు గురవకుండా జాగ్రత్తగా ఉండాలి.

## నూతన ఆసరా పెన్షన్లు,రేషన్ కార్డులను మంజూరు చేయాలని తాసిల్దార్ కు మాస్ లైన్ వినతి..




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 27 (అక్షరంన్యూస్)**

మండలంలో పెండింగ్లో ఉన్న ఆసరా పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలని బోదకాలు బాధితులను వికలాంగులుగా గుర్తించాలని, కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని ఎన్నికల నాడు పెన్షన్లు పెంచుతానాన్ని ప్రభుత్వ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కారేపల్లి కామేపల్లి సంయుక్త మండల కార్యదర్శులు ఎన్వి రాకేష్ గుమ్మడి సందీప్ డిమాండ్ చేశారు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా మాస్ లైన్ సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులు ఆసరా పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలని కోరుతూ కామేపల్లి మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కారేపల్లి కామేపల్లి సంయుక్త మండల కార్యదర్శులు ఎన్ వి రాకేష్ గుమ్మడి సందీప్ ప్రసంగిస్తూ ఆర్థికంగా సామాజికంగా గౌరవంగా బతికేందుకు చేయూతనిచ్చే ఆసరా పెన్షన్లను రాష్ట్ర ప్రభుత్వం 15 నెలలుగా పెంచకపోగా ఉన్న వాటిని సుమారు రెండు లక్షలకు పైగా రద్దు చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెంచి ఇస్తామన్న పెన్షన్ కూడా ఇంతవరకు అమలు చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాకు బలమైన ముగ్గురు మంత్రులు ఉండి ఏం ప్రయోజనం అని వారి ప్రశ్నించారు. బడ్జెట్లో నిధులు పెంచకపోగా చేయుటకు ఇవ్వాల్సిన నిధులను ఇతర రంగాలకి మార్చి ఈ బాధితులను అన్యాయం చేయటం ఏమిటని వారు ప్రశ్నించారు. మండలం బోదకాలు బాధితుల ఉంటుందని మీరు ఎలాంటి ఉపాధి కూడా హాజరు కాలేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉందన్నారు వీరందరినీ వికలాంగులుగా గుర్తించి పెన్షన్ మంజూరు చేస్తామన్న హామీ గాలికి వదిలేసారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ స్పందించి పెన్షనర్ దారులందరికి నూతన పెన్షన్లను కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ స్పందించుకుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ మండల నాయకులు చల్లా రాజు పులకాని సత్తిరెడ్డి వేములపల్లి వీరన్న కొయ్యల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పెండింగ్లో బిల్లులు అడిగినందుకు అక్రమా అరెస్టుల

### మాజీ సర్పంచులు కొండవేనా ఓదెలు, పాశం ఓదెలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 27 అక్షరం న్యూస్:**

గత ప్రభుత్వ ఆయాయంలో గ్రామాల్లో మౌలిక వసతులు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేసిన సర్పంచ్ ల పెల్లింగ్ బిల్లులు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గత 15 నెలలుగా వివిధ రూపాల్లో మా యొక్క ఆర్థిక ఇబ్బందులను ప్రభుత్వానికి తెలియజేస్తున్న సర్పంచ్లను అక్రమంగా అరెస్టు చేయడం ఎంతవరకు సబబు అని పెద్దపల్లి జిల్లా సర్పంచ్ల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేపల్లి తాజా మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్, రామగిరి మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు రాజపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ పాశం ఓదెలు యాదవ్ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం పెండింగ్ బిల్లుల కై నిరసన తెలియజేస్తున్న సర్పంచ్లను అరెస్టు చేసి రామగిరి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు శాసనసభలో సర్పంచుల పెండింగ్ బిల్స్ ఇవ్వాలని గత ప్రభుత్వాన్ని అడిగిన మంత్రి శ్రీధర్ బాబు ఇప్పుడు ప్రభుత్వ మారి అధికారాల్లోకి రాగానే సర్పంచ్లను నిర్లక్ష్యంగా చూడడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు.ప్రతిపక్షంలో ఉంటే ఒక తీరు ప్రభుత్వం ఉంటే ఒక తీరా సర్పంచులు నానా ఇబ్బందులు వాడి అప్పుచేసి మరి గ్రామంలో అభివృద్ధి చేసినారు కొందరు సర్పంచులు అప్పులు కట్టలేక తీవ్ర మనోవేదనతో ఆత్మహత్యలు చేసుకున్నారు అయినా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా అయితలేదు మేము గ్రామంలో అభివృద్ధి చేసిన పనులకు సంబంధించిన బిల్లులు మాత్రమే అడుగుతున్నాం కొత్తగా మేము ఏమి అడగట్లేదు అని విచారం వ్యక్తం చేశారు. ఇప్పుడు మా పెండింగ్ బిల్లులు ఇవ్వండి అని అడిగినందుకు ఇవ్వకపోగా అక్రమంగా అరెస్టులు చేయడం ఎంతవరకు కరెక్ట్ అని అన్నారు..

మంత్రి శ్రీధర్ బాబు ని ఈ సందర్భంగా అడుగుతున్నాను ప్రభుత్వం స్పందించ్ కపోతే రాష్ట్రవ్యాప్తంగా ఈ సమస్యపై తీవ్రంగా స్పందించవలసిన అవసరం ఉంది స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో గ్రామ గ్రామాన ప్రతి ఇంటింటికల తిరుగుతూ ఈ ప్రభుత్వ వైఖరిని ప్రజలకు తెలియపరుస్తామని అన్నారు..

## ఈ నెలాఖరులోగా ట్రేడ్ లైసెన్స్ ఫీజులు చెల్లించండి

**జ్యోతినగర్ ఎన్టిపిసి మార్చి 27పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఆర్థిక సంవత్సర%శీ% 2025-26 కు సంబంధించి డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజు లను ఈ నెల 31 లోగా అన్ని వ్యాపార సంస్థలు చెల్లించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో కోరారు. ఏప్రిల్ 1, 2025 నుండి 25 శాతం అపరాధ రుసుం అమలవుతుందని తెలిపారు. కావున వ్యాపారులు అపరాధ రుసుముల బారిన పడకుండా డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజులను వెంటనే చెల్లించి నగర పాలక సంస్థకు సహకరించాలని కోరారు.

## అర్ధరాత్రి వేళ పెద్దపల్లి పట్టణంలో పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

**.... ఆకస్మిక తనిఖీలు**

**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 27 అక్షరం న్యూస్బీ**



రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్., బుధవారం అర్ధరాత్రి పెద్దపల్లి లోని సాగర్ రోడ్డు ప్రాంతం లో పెద్దపల్లి పోలీస్ వారు నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం ను, ఎల్లమ్మ చెరువు కట్ట ప్రాంతం, మున్సిపాల్ కాంప్లెక్స్ ఏరియా ప్రాంతాలను మరియుపట్టణంలో ని ఏటీమ్ సెంటర్ లను ఆకస్మికంగా సందర్శించారు. అర్ధరాత్రి సమయంలో బయట తిరుగు తున్న వారిని ఆపి వారితో మాట్లాడడం జరిగింది. ప్రధానంగా శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా తీసుకుంటున్న ముందస్తు చర్యల్లో భాగంగా స్థానిక పోలీసులు చేపడుతున్న పోలీస్ పెట్రోలింగ్ తోపాటు, రాత్రి సమయంలో అనుమానాస్పదంగా తిరిగే వారి గురించి, గంజాయి, మద్యం సేవించే తిరిగే ఆకతాయిల గురించి, ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద నుండి డ్రోన్ ద్వారా ఆ చుట్టూ ప్రక్కల ప్రాంతాలలో ఎవరైనా ఉన్నారా అని పరిశీలించడం జరిగింది ఎటిఎం సెంటర్ లను సందర్శించి అలారం సిస్టమ్, సిసి కెమెరాల పని తీరు, ఇతర భద్రత విషయాలపై సెక్యూరిటీ గార్డ్ తో మాట్లాడి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అదేవిదంగా పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని బ్యాంకులలో అలారం సిస్టం, సీసీ కెమెరాలు పనితీరు, సెక్యూరిటీ గార్డ్స్, ఇతర భద్రత పరమైన ఏర్పాట్లు అని సరిగా ఉన్నాయా లేదా అనేది స్వయంగా వెళ్లి తనిఖీ చేసి సంబంధించిన అధికారులతో మాట్లాడి భద్రత చర్యలు సరిగా లేని బ్యాంకు లలో ఏర్పాటు చేసే విధంగా చూడాలని అధికారుల ను ఆదేశించడం జరిగింది. ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మద్యం షాపులు, ఇతర వ్యాపార సంస్థలు పాటిస్తున్న సమయపాలనపై పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

## అక్రమ మట్టి తరలింపుపై అధికారుల చర్యలేవి

### రూ.2 కోట్ల ప్రభుత్వ ధనం లూటీచేసిన అక్రమార్కులు

### అధికారుల అండదండలతోనే మట్టిదందా -బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సురేష్ రెడ్డి

**పెద్దపల్లి టౌన్ మార్చి 27 అక్షరం న్యూస్**



జిల్లాలో కొనసాగుతున్న అక్రమ మట్టిదందాపై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ మేరకు తన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావుతో పాటు ప్రభుత్వ అధికారి గిర్దావరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గతంలో ఆరుగురు ఇటుకబట్టీల యజమానులు మైనింగ్ శాఖ నుండి అనుమతి పొందిన దానికంటే ఎక్కువ మొత్తంలో మట్టి తవ్వకాలు జరిపారని విషయం వెలుగులోకి విచారణ జరిపిన అధికారులు అధికంగా ఉన్న మట్టిన ఒకచోట కుప్పలుపోయించి సీజ్ చేశారని తెలిపారు టెండర్లు వేసి మట్టిన విక్రయించి వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాలో జమ చేయాల్సిన అధికారులు గతంలో తవ్వకాలు జరిపిన కంపెనీలకు మళ్ళీ ఎలా మట్టిని ఉచితంగా అప్పజెప్పుతారని ప్రశ్నించారు ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇచ్చిన నివేధిక ప్రకారం 70వేల మెట్రిక్ టన్నులకు గానూ లక్షా 65వేల 5వందల పది మెట్రిక్ టన్నుల మట్టిని తవ్వుకున్నారని పేర్కొన్నారు దీనిపై రూ.38లక్షల 56వేల 3వందల ఇరవై తొమ్మిది జరిమానా విధించారని వివరించారు జరిమానా చెల్లించకుండానే ఇటుకబట్టీల యాజమాన్యం మట్టిని తరలించడంపై సురేష్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు గిర్దావరు ఆడియో ప్రదర్శన అక్రమంగా తరలిస్తున్న మట్టి వాహనాలను వదిలిపెట్టాలని గిర్దావరు సిబ్బందిని ఆదేశిస్తున్న ఆడియో లీకయ్యింది ఆడియో సంభాషణను సురేష్ రెడ్డి విలేకరుల ముందు ప్రదర్శించారు ఎవరి అండ చూసుకొని గిర్దావరు వాహనాలను వదిలిపెట్టమని ఆదేశిస్తున్నారో ప్రజలకు తెలపాలన్నారు గత ప్రభుత్వంలోని మాజీ ఎమ్మెల్యే అక్రమంగా ఇసుక మట్టి దందా చేస్తూ రూ.కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నాడని తాను గెలిచిన వెంటనే జైలుకు పంపిస్తా అంటూ తొడగొట్టిన ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇప్పుడు ప్రజలకు ఏం సమాదానం చెబుతారని నిలదీశారు అక్రమార్కులను వదిలిపెట్టను గత మూడేళ్ళుగా ఇసుక మట్టి తవ్వకాలపై న్యాయస్థానాల్లో అలుపెరుగని పోరాటం చేస్తున్నానని ఇప్పటికే గ్రీన్ ట్రిబ్యునల్ కేసులో విజయం సాధించానని తెలిపిన ఆయన అక్రమార్కులను వదిలిపెట్టబోనని సురేష్ రెడ్డి స్పష్టం చేశారు ఇటుకబట్టీల యజమానులకు వేసిన జరిమానాను వసూలు చేసి ప్రభుత్వ ఖజానాలో జమచేయాలని డిమాండ్ చేశారు కలెక్టరు సంభందిత అధికారులు సత్వరమే స్పందించాలని సురేష్ రెడ్డి కోరారు

# రైతు రుణమాఫీ ఎక్కడ చేశారో ముఖ్యమంత్రి తెల్పాలి

**ఎమ్మెల్యే సొంతవూరిలోనే సర్వే చేద్దాం**
**వడగండ్ల బాధితులను సత్వరమే ఆదుకోవాలి**
**ఎల్ఆర్ఎస్ గడువును మరో నెలరోజులు పొడగించాలి**
**–బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి**



**పెద్దపల్లి టౌన్ మార్చి 27 అక్షరం న్యూస్**

రాష్ట్రంలో రైతులకు రూ.2లక్షల మేర రుణమాఫీ చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు ప్రచారం చేస్తోందని భారతీయ జనతా పార్టీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి మండిపడ్డారు గురువారం పెద్దపల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుజ్జుల మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు సొంత ఊరిలో సర్వే చేయడానికి తాము సిద్దమని ఎంతమంది రైతులకు రూ.2లక్షల మేర రుణం మాఫీ అయ్యిందో తేలుతుందని స్పష్టం చేశారు రూ.2లక్షల కంటే అధికంగా రుణాలు పొందిన రైతుల పరిస్తితి ఏంటని సరైన విధానం అమలు చేయకపోవడం వల్ల రాష్ట్రంలోని రైతులు ఆగం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చి సత్వరమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు డి–83 ద్వారా చివరి ఆయకట్టు భూములకు నీరందించాలని కోరారు ఎల్లంపల్లిలో నీరు లేకపోతే ఎస్సారెస్పి నుండి నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని సూచించారు రైతుసమస్యలపై ఉద్యమాలు రాష్ట్రంలో అస్థవ్యస్థ పరిపాలన కోనసాగుతున్నదన్న గుజ్జుల అసమర్థ నిర్ణయాల వల్ల రైతులు నిండా మునుగుతున్నారని విమర్శించారు ప్రభుత్వ తీరుకు నిరసనగా ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో భారీ రైతు ఉద్యమాలకు పిలుపునిచ్చినట్లు గుజ్జుల తెలిపారు అదేవిధంగా ఇంటర్నెట్ సర్వర్ సమస్యలతో చెల్లింపులు జరపలేకపోతున్న వారికోసం ఎల్ఆర్ఎస్ చెల్లింపు గడువు తేదీని మరో నెలరోజులు పొడగించాలని గుజ్జుల డిమాండ్ చేశారు లిసెయింట్ ఆన్స్ పాఠశాల అనుమతులు రద్దు చేయాలి. హనుమాన్ మాలధారణ వేసిన విద్యార్థి పట్ల అనుచితంగా వ్యవహరించి మత విద్వేషాలు రెచ్చగొట్టేలా చేసిన సెయింట్ ఆన్స్ పాటశాల అనుమతులు రద్దు చేయాలని బీజేపీ జిల్లా అద్యక్షుడు కర్రె సంజీవరెడ్డి డిమాండ్ చేశారు ఇదే విషయమై జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు

ఈ సమావేశంలో బీజేపీ నాయకులు ఠాకూర్ రాంసింగ్ పల్లె సదానందం వెల్లంపల్లి శ్రీనివాసరావు పర్ష సమ్మయ్య అమరగాని ప్రదీప్ కుమార్ కడారి అశోక్ రావు జంగ చక్రధర్ రెడ్డి బెజ్జంకి దిలీప్ కుమార్ శివంగారి సతీష్ శాతరాజు రమేష్ మంథెన్ క్రిష్ణ ఎండి ఫహీం శ్రీనివాస్ గౌడ్ మౌటం నర్సింగం స్వతంత్ర కుమార్ కొమిరిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు హామీలను పగడ్బందీగా అమలు చేయాలి

**– తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత..**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 27 (అక్షరంన్యూస్)**

కొత్తవారికి ఆసరా పెన్షన్లు, రేషన్ కార్డులను మంజూరు చేయాలని, బోదకాల వ్యాధి బాధితులను దివ్యాం గులుగా గుర్తించి, నెలకు పదివేల రూపాయలు పింఛను ఇవ్వాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలను పగడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం తల్లాడ మండల తహసీల్దార్ కు ప్రతినిధి బృందం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శిస్తు సిపిఐఎం ఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లలోభాగంగా ఆసరా పెన్షన్లు కొత్తవారికి వెంటనే మంజూరు చేయాలని, బోధకాలు వ్యాధి బాధితులను వికలాంగులుగా గుర్తించి వారికి నెలకు పదివేల రూపాయలు పెన్షన్ను ఇవ్వాలని అన్నారు. బోదకాలు వ్యాధిగ్రస్తులు నరహయాతనను అనుభవిస్తూ, జబ్బు తీవ్రమై చనిపోతున్నారని ఆయన తెలిపారు. కనీసం మందులకు కూడా చేతులో డబ్బులు లేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారని అన్నారు. ఖమ్మం జిల్లాలో అన్ని మండలాలలో బోదకాలు వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉన్నారని ఆయన తెలిపారు. కొత్త రేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త రేషన్ కార్డులు టిఆర్ఎస్ ప్రభుత్వంలో అర్హులుగా గుర్తించి లబ్ధిదారులకు ఇవ్వకుండా నిలుపుదల చేశారని ఆయన అన్నారు. ఏ ప్రభుత్వ పథకంలో లబ్ధి పొందాలన్నా రేషన్ కార్డు అవసరం ఉన్నదని కాంగ్రెస్ అధికారానికి వచ్చిన తర్వాత ప్రజాపాలనలో దరఖాస్తులు పెట్టుకున్న వారికి రేషన్ కార్డులు మంజూరు చేస్తామని చెప్పి ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారు తప్ప నేటికీ ఇవ్వలేదని ఆయన అన్నారు తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీల హామీల పథకమును పకడ్బందీగా అమలు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యవర్గ సభ్యులు డి శ్రీనివాసరావు మండల నాయకులు ఎస్కె జానీ గొడ్ల పుల్లమ్మ టి శ్రీను డి రమణ వెంకటరమణ నాగులు మీరా వెంకటేశ్వర్లు రాఘవ పుల్లయ్య ఏ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో యువత ముందు ఉండాలి

**– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**బోస్ ఫెలోషిప్ వాలంటీర్లకు ప్రత్యేక అభినందనలు**
**ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సామర్థ్యాల పెంపుకు కృషి**
**యంగ్ ఓరేటర్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి – 27 అక్షరం న్యూస్,**

సమాజ సేవలో యువత ముందు ఉండాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పిలుపునిచ్చారు. గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బోస్ ఫెలోషిప్ వాలంటీర్లు చేపట్టిన యంగ్ ఓరేటర్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రతి విద్యార్థికి కనీస అభ్యసన సామర్థ్యాలు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు. సామాజిక ఆర్థిక కారణాల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో కొంతమేర తల్లిదండ్రులు పిల్లల చదువులపై అధికంగా శ్రద్ధ పెట్టలేక పోవచ్చని, ఈ కారణంగా విద్యార్థులు వెనుకంజలో ఉండకుండా సంబంధిత గ్రామాల యువత ముందుకు వచ్చి ఆ విద్యార్థులకు మెరుగైన విద్య అందేందుకు స్వచ్ఛందంగా పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. బోస్ ఫెలోషిప్ కార్యక్రమం క్రింద 8 నెలల నుంచి వాలంటీర్లుగా పనిచేస్తున్న డిగ్రీ కళాశాల విద్యార్థులు జిల్లాలో ఎంపిక చేసిన 30 ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రాథమిక తరగతి విద్యార్థులకు వివిధ ఆక్టివిటీస్ ద్వారా విద్యాబోధన చేయడం కలెక్టర్ అభినందించారు. యంగ్ ఓరేటర్ అనే కార్యక్రమానికి ప్రారంభించి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఆంగ్లం మాట్లాడేందుకు వారికి ఇంగ్లీష్ స్కిన్ అభివృద్ధి చేసేందుకు వాలంటీర్లు కృషి చేయడం ప్రశంసనీయమని అన్నారు. వాలంటీర్ల శిక్షణలో ప్రాథమిక తరగతి విద్యార్థులు ఆంగ్ల భాషలో మంచి ప్రదర్శన కనబరిచారని కలెక్టర్ తెలిపారు. డిగ్రీ చదివే విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంచుకొని దేశానికి ఉపయోగపడే కార్యక్రమాలను కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. యువత వారి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలు కల్పించేందుకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. సమాజానికి మంచి చేసే కార్యక్రమాలను చేపట్టే యువతకు జిల్లా యంత్రాంగం తరుపున సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ అందించడానికి ముందు ఉంటామని కలెక్టర్ తెలిపారు. యువత మంచి మార్గంలో నడుస్తూ గొప్ప విజయాలు సాధించాలని, సమాజ శ్రేయస్సు కొరకు మరింత ఉన్నతమైన కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ ముగింపు కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ప్రాథమిక తరగతి పిల్లలు నిర్వహించిన వివిధ నృత్య ప్రదర్శనలు వీక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, ఏం.ఎం.ఓ డాక్టర్ పీఎం షేక్, యంగ్ ఓరేటర్ విద్యార్థిని విద్యార్థులు, బోస్ ఫెలోషిప్ వాలంటీర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చ్ 27 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని మసీదులో రియల్ ఎస్టేట్ వ్యాపారులు కుందారపు సంతోష్ ,బూరుగు రాజు గౌడ్ , వంగా శ్యామ్ యాదవ్ లు ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముందుగా ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే నినాదం మీద ప్రతి ఒక్కరూ స్నేహపూర్వకంగా కలిసి మెలిసి ఉండాలని అన్నారు.



# నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

**.... రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శిం డీ.ఎన్.లోకేష్ కుమార్**
**50% కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయాలి**
**పెండింగ్ కమిషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు**
**వృద్ధాప్య ఫించన్ దారులు మరణిస్తే కుటుంబంలో మరొకరికి ఫించన్ మంజూరు వెంటనే చేపట్టాలి**
**స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి**
**సెర్ఫ్ కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీ కార్యదర్శి**

**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 27 అక్షరం న్యూస్**

సెర్ఫ్ క్రింద నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీ.ఎన్.లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీ.ఎన్.లోకేష్ కుమార్ సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి.దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. లిఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.

రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీ.ఎన్.లోకేష్ కుమార్ మాట్లాడుతూ,లి యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33% ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపి లకు బదిలీ చేయాలని, అదనపు వారి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు.

నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళ సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమిషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీని పై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమిషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రతి మండలంలో గోదాముల నిర్మాణానికి సంకల్పించారని, ప్రస్తుతం ఏ మండలాల్లో గోడౌన్లు లేవు గుర్తించి అక్కడ మహిళా సంఘాల ద్వారా గోడౌన్ నిర్మించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ , సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నూతన దరఖాస్తులలో రీన్యూవల్స్ కు ప్రాధాన్యతగా షెడ్యూల్ చేయాలని అన్నారు.

నిర్ధారణ క్యాంపు ల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్దులు ఎవరైన మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. 3 నెలలు ఫించన్ తీసుకొని లబ్దిదారుల వలస వెళ్లినట్లు షిష్టం నమోదు చేస్తుందని అన్నారు. ప్రస్తుతం మన దగ్గర 2 లక్షల 55 వేల 262 లబ్దిదారుల వలస వెళ్లినట్లు ఉందని, ఈ వివరాలను అధికారులు రివ్యూ చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని , జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు రివ్యూ చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు.

స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్విచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్లౌజ్, పెటికోట్ కుట్టడం వంటి ఆర్డర్ తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళల చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న చిన్న హొటల్స్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. గ్రామీణ సెల్ఫ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు కు అనువైన స్థలాల ఎంపిక చేయాలని , అనువైన స్థలం ఎంపిక చేసిన వెంటనే ఎన్.ఆర్.ఐ.టి నుంచి 50 లక్షల రూపాయల గ్రాంట్ వస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు.

జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు 10 లక్షల ప్రమాద బీమా, 2 లక్షల సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పెద్దపెల్లి జిల్లాలో సుల్తానాబాద్, మంథని రహదారి వద్ద మహిళా సంఘాలచే పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలిస్తున్నామని, త్వరలోనే స్థల ఎంపిక చేసి సంబంధిత ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. =ాజుజ్% ట్రైనింగ్ సెంటర్ త్వరగా ఏర్పాటు చేయాలని,లోన్ బీమా,ప్రమాద బీమా క్లెయిమ్స్ తొందరగా పంపించాలని తెలిపారు.

ఈ సమావేశంలో డిఆర్డిఓ ఎం. కాళిందిని, అడిషనల్ డి ఆర్ డి ఓ రవికుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెరిగైన చదువు కోసం మన గ్రోమోర్...

## రాజేశ్వరపురం ప్రాథమిక పాఠశాలకు మన గ్రోమోర్ రూ. 3 లక్షల సహాయం..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 27 (అక్షరంన్యూస్)**
ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కోరమండల్ మన గ్రోమోర్ సంస్థ ఆర్థిక సహకారంతో రూ. 3 లక్షల వ్యయంతో కొత్త స్కూల్ బెంచ్‌లు అందించబడినాయి. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో వరంగల్ జోనల్ హెడ్ డి జి ఏం సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, పాఠశాల విద్యార్థులకు బెంచ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "భవిష్యత్ భారతదేశం కోసం విద్యా వాతావరణాన్ని మెరుగుపరచడం" మన గ్రోమోర్ సంస్థ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. విద్యార్థులు తమ చదువులో మెరుగై, ఉన్నత స్థాయికి ఎదిగి, దేశాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ సహకారం ద్వారా 150 మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని, వీరికి మరింత మెరుగైన విద్యా వాతావరణం కల్పించడానికి మన గ్రోమోర్ కృషి చేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండి, సమాజానికి గొప్ప మార్గదర్శకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సంస్థ తరఫున విద్యా అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏం పి డి ఓ ఎల్లయ్య ,
ఏం ఈ ఓ చలపతి రావు , ఏంఏఓ ఏం.రాధ , స్కూల్ ప్రిన్సిపాల్ బి నాగేశ్వరావు, కాంప్లెక్స్ ప్రిన్సిపాల్ పి.కృష్ణ రావు పాల్గొని ,"విద్య అనేది విజయం సాధించడానికి కీలకం. చదువు నేర్పిన పిల్లలు భవిష్యత్తులో మరికొంతమందికి విద్యాబుద్ధులను ప్రసాదించి, దేశాన్ని మరింత బలమైనదిగా మార్చగలరు. భారతదేశాన్ని ప్రపంచంలో నెంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు, ప్రతి విద్యార్థి చదువును గౌరవించి, దాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని పేర్కొన్నారు. విద్య మాత్రమే సమాజాన్ని మారుస్తుందని, అభివృద్ధి సాధ్యమవుతుందని, అందుకే ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను విద్యపై మరింత దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ హెచ్ ఆర్ మంజు,జోనల్ హెచ్ఆర్ ప్రదీప్ కుమార్, జోనల్ మార్కెటింగ్ మేనేజర్ ఏ.వి. రాజేష్, ఏరియా మేనేజర్ రెహమాన్, ఏరియా మార్కెటింగ్ మేనేజర్ సురేష్, రిటైల్ ఏరియా కంట్రోలర్ వీరమల్, స్థానిక స్టోర్ మేనేజర్ కె.శ్రీరామ్, ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రముఖులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో నూతన ఉత్తేజాన్ని నింపడంతో పాటు, పాఠశాల వాతావరణాన్ని మెరుగుపరిచే దిశగా కీలకంగా నిలిచింది. ప్రభుత్వ బడిలో చదువుతున్న పిల్లలు అభివృద్ధికి అంకితభావంతో ముందుకు సాగాలని, విద్యారంగంలో వారి స్థాయిని మరింత మెరుగుపరచేలా ప్రోత్సహించాల్సిన అవసరముందని పాఠశాల యాజమాన్యం అభిప్రాయపడింది. మన గ్రోమోర్ సంస్థ అందిస్తున్న ఈ సహాయాన్ని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మరియు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.







# సింగరేణి ఏరియా హాస్పిటల్ లో ఓ.పి పేషేంట్ల ఇబ్బందులను తొలగించండి...

## రోగం తగ్గాల్సిది పోయి మరింత పెరుగుతోంది

### ఆర్థో ఓపీ, జనరల్ ఓపీ లలో ఏదో ఒక దానిని మార్చి పేషేంట్లకు సౌలభ్యం గా వైద్యం అందించండి...బిపి పేషెంట్లకు కూడా మూడు సంతకాల పద్ధతి రద్దు చేయండి ఏఐటియుసి నాయకుల డిమాండ్.



**జ్యోతినగర్ ఎన్టిపిసి మార్చ్ 27పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
సింగరేణి ఏరియా ఆసుపత్రిలో ప్రస్తుతం అవలంబిస్తున్న పద్ధతులు బీపీ పేషెంట్లకు మూడు చోట్ల లైన్ లో నిలబడి స్టాంపులు వేయించుకుంటూ మరింత బీపీ తెచ్చుకుంటున్నారు. రోగం వస్తే ఆసుపత్రికి నయం కావాల్సింది పోయి మరింత పెరిగిపోతుంది. లైన్లో నిలబడడం తిట్టుకోవడం నెట్టుకోవడం పరిపాటయింది. ఆస్పత్రికి వెళ్లి రావడం అంటే ఒక యుద్ధం చేసినట్టు అవుతుంది. టైం కు మందు బిల్లలు దొరికితే చాలు అమ్మయ్య అని ఊపిరి పీల్చుకుంటున్నారు.సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లో ఉన్న ఏరియా హాస్పిటల్ లో వైద్యం కోసం వచ్చే పేషేంట్లు హాస్పిటల్ లో ఆర్థో ఓపీ, జనరల్ ఓపీ గదులు దగ్గర గా ఉండడం తో క్యూ లైన్ లో పేషేంట్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే హాస్పిటల్ యాజమాన్యం ఇట్టి ఓ.పి గదులను ఒకే చోట కాకుండా వేరే చోటికి మార్చి వారి ఇబ్బందులను తొలగించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను లు ఒక ప్రకటన లో యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. రెండు ఓ.పి గదులు ఒకే దగ్గర ఉండడం వల్ల అక్కడికి వైద్యం కోసం వచ్చే పేషేంట్లు క్యూ లైన్ లో అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. ఇట్టి విషయాన్ని గత కొన్ని నెలల క్రితం యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి మాట్లాడడం జరిగిందని, కాని అధికారులు ఇంత



వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఆర్థో ఓపీ మరియు జనరల్ ఓ.పి లకు వచ్చే పేషేంట్లు క్యూ లైన్ లో ఇరుకుగా ఉంటూ అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు, సింగరేణి యాజమాన్యం స్పందించి ఆర్థో ఓపీ గాని జనరల్ ఓపీ గదులలో ఏదో ఒక దానిని ఇతర చోటకు మార్చి ఔట్ పేషెంట్ లకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# 29 న పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యుల పర్యటన







తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ ఈనెల 29న పెద్దపెల్లి జిల్లాలో పర్యటించనుంది,ప్రభుత్వ అధికారులు,వివిధ పరిశ్రమల అధికారులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యులు సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నారు, ఎస్సీ ఎస్టీలకు సంక్షేమ పథకాలుఎస్సీ ఎస్టీలు ఉద్యోగులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించే దిశగా ఈనెల29 న, పెద్దపల్లి జిల్లా కేంద్రానికి రానున్నారుమధ్యాహ్నం మూడు గంటలకు జిల్లా కేంద్రం కు వచ్చే అవకాశం ఉంది.తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య రాష్ట్ర కమిషన్ సభ్యులు, కొంకటి లక్ష్మీనారాయణ,రేణిగుంట్ల ప్రవీణ్ శ్రీమతి కుసురం నీలాదేవి రాంబాబు నాయక్ జిల్లా శంకర్,తో పాటు డైరెక్టర్ ఉన్నత అధికారులు, పర్యటిస్తున్నారు

# కాజిపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా ఈసీసీఈ దినోత్సవం



**జ్యోతినగర్ ఎన్టిపిసి మార్చ్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
: ఎన్టీపీసీ సమీపంలోని ఖాజిపల్లి అంగన్వాడీ కేంద్రంలో గురువారం ఘనంగా ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డే ను అంగన్వాడీ టీచర్ పద్మ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఈ నెలలో పిల్లలకు నేర్పించిన ప్రీస్కూల్ కార్యక్రమాల గురించి వాళ్లు చేసిన ఆక్టివిటీస్ పిల్లల తల్లిదండ్రులకు అంగన్వాడీ టీచర్ పద్మ చూపించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి అండగా నిలబడుతాం

## -రేండ్ల శారద కుమారస్వామి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 27 అక్షరం న్యూస్:**
ప్రతీ మహిళా స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి చెందాలని వారి ఆర్థిక అభివృద్ధికి అండగా నిలబడుతామని రేండ్ల శారద కుమారస్వామి తెలిపారు. గురువారం ఆర్ ఎస్ కె ఆపన్నహస్తం ద్వారా నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ తరగతులను పరిశీలించారు.రేండ్ల శారద కుమారస్వామి దంపతులు తమ స్వంత ఖర్చులతో మహిళలకు కుట్టు శిక్షణ సర్టిఫికెట్ల కొరకు ఎన్ ఎ సి ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి మహిళ తమ సొంత కాళ్లతో నిలుదొక్కుని ఆర్థిక చేయూతను పొందాలని అన్నారు. ఎవరిపై ఆధారపడకుండా స్వయం ఉపాధి పొంది వారి కుటుంబాలకు అండగా ఉండాలన్నారు. ఎవరికి ఎలాంటి సహాయం కావాలన్నా వారి వెంట ఉంటామని నిత్యం మీకు అండగా నిలుస్తామని ఎల్లవేళలా అందుబాటులో ఉండి మీకు తోడుగా నిలుస్తామన్నారు. ఎన్ ఎ సి ఆధ్వర్యంలో మొత్తం 300 మందికి శిక్షణ నిర్వహించగా గురువారం రెండవ బ్యాచ్ 30 మందికి పరీక్ష నిర్వహించారు. అనంతరం వీరికి సర్టిఫికెట్స్ ను ప్రదానం చేయడం జరుగుతుందన్నారు.

# రంజాన్ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**పెద్దపల్లి టౌన్ మార్చి 27 అక్షరం న్యూస్**
రంజాన్ పర్వదినని పురస్కరించుకుని గురువారం రోజున మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి రోడ్ లో గల ఈద్గా ప్రార్థన స్థలంలో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించారు ముస్లిం సోదరులు సోదరీమణులు ఎంతో పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ సందర్భంగా పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆదేశాల మేరకు ఈద్గా వద్ద శానిటేషన్ పనులు పూర్తి కావస్తున్నాయని పండుగ రోజు ఈద్గా వద్ద మున్సిపల్ నుండి శానిటేషన్ త్రాగునీరు ఇతరత్రా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది అని అలాగే హిందు పండుగ అయినటువంటి ఉగాది పండుగ ఆదివారం రోజున ఉన్నందున ముస్లిం సోదరులు మరియు హిందు సోదరులు మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని అన్నారు ముందస్తుగా పెద్దపల్లి పట్టణ ప్రజలకు మున్సిపల్ తరుపున ఉగాది మరియు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈకార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్ మాజీ కౌన్సిలర్ షాహీధ సబీర్ ఖాన్ సానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు పాల్గొన్నారు

# శ్రీరామ్ నగర్ లో ఇఫ్తార్ విందు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న పీఏసీ చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి మార్చి 27 అక్షరం ప్రతినిధి**
కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ విందులో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, శ్రీరామ్నగర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్సీబీ సేవలు అభినందనీయం

## - చైర్మన్ టి. సత్యనారాయణ రావు

**శేరిలింగంపల్లి మార్చి 27 అక్షరం ప్రతినిధి**



చందానగర్ పరిధిలో ఎమ్మార్సీబీ సేవలు ప్రజలకు ఎంతో చేరువలో ఉన్నాయి. ప్రజలకు నాణ్యమైన ఆహారం అందిస్తూ మార్కెట్ కంటే సరసమైన ధరలకే సేవలందిస్తున్న ఎం.ఆర్.సి.బి మేనేజ్మెంట్. ఈ సందర్భంగా చైర్మన్ టి. సత్యనారాయణ రావు మాట్లాడుతూ నాణ్యమైన ఆహారం మా దగ్గర లభిస్తుందని, వినియోగదారులు సరైన సమయంకు ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ మధ్యకాలంలో యువత జంక్ ఫుడ్ కు అలవాటై అనారోగ్య పాలవుతున్నారు. వారందరికీ నా సూచన సరైన సమయంలో పౌష్టిక ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# లింగాపూర్ గ్రామం విలీనమా...! విమోచనమా... స్పష్టంగా చెప్పండి!!?





**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
లింగాపూర్ గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామంలోని ప్రజలు మరియు గ్రామంలోని వివిధ పార్టీల నాయకులు సమావేశం ఏర్పాటు చేసుకోని లింగాపూర్ గ్రామ పంచాయితీని కార్పొరేషన్ లో 60 డివిజవన్ల విభజన పెంపుల్లో భాగంగా మా గ్రామాన్ని విలీనం చేశారని వస్తున్న వదంతులపై లింగాపూర్ గ్రామం రామగుండం కార్పొరేషన్ లో విలీనం అయినదా ..! కాలేదా? అనే దాని పైన స్పష్టత రానందున ఇంకా సందిగ్ధంలోనే ఉన్నందున లింగాపూర్ గ్రామాన్ని తిరిగి గ్రామ పంచాయతీ గానే కొనసాగించాలని గురువారం తీర్మానించారు. అందరి అభిప్రాయం మేరకు శుక్రవారం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ని కలిసి కార్పొరేషన్ లో గ్రామాన్ని విలీనం చేశారా లేదా ? స్పష్టత రావాడం కోసం కలసి వినతి పత్రం ఇవ్వాలని పలువురు గ్రామస్తులు తీర్మానించారు.ముందుగా ఈ యొక్క తీర్మాన పత్రాన్ని పంచాయతీ సెక్రెటరీ రాజ్యలక్ష్మి కి మెమరండం గురువారం అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలోబి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నిమ్మరాజుల సాగర్ మాజీ ఉప సర్పంచ్ , మాజీ సర్పంచ్ అర్షణపెల్లి శ్రీనివాస్ మల్లేశ్వరి, కందుల సత్తయ్య బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అర్షణపెల్లి రాజు అధికార పార్టీ నాయకులు జగన్మోహన్రావు మరియు అర్షణపెల్లి శ్రీనివాస్ బి జె పి నాయకులు గుండు తిరుపతి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# 4వేలు ఉంటే చాలు..

## ఈ పనితో ఇంటి నుంచే ప్రతి నెలా రూ.85 వేలు గ్యారెంటీ..



ఉద్యోగావకాశాల కోసం తిరిగి తిరిగి అలసిపోయారా లేదా చేస్తున్న జాబ్ వదిలేసి సొంతంగా తక్కువ పెట్టుబడితో బిజినెస్ చేయాలని ఆలోచిస్తున్నారా.. అయితే ఈ ఐడియా మీకోసమే..పరోక్షంగా భారతీయ రైల్వేకు సేవలందిస్తూ ఇంట్లో కూర్చునే లక్షల్లో సంపాదించే మార్గముందని మీకు తెలుసా..చదివిన చదువుకు తగిన ఉద్యోగం దొరక్క ఇబ్బందిపడుతున్న వారెందరో. ఉన్న ఊళ్లో ఉపాధి దొరక్క.. సిటీల్లో పనిచేయలేక సతమతమయ్యేవారిది మరో బాధ. నెలంతా కష్టపడ్డా ఒక్కరోజులోనే జీతానికి రెక్కలొచ్చి ఎగిరిపోతుంది. అదే సొంతూళ్లో అయితే భారీ రెంట్లు, అనవసర ఖర్చులు ఉండనే ఉండవు. ఈ ఉద్దేశంతోనే చాలామంది ఇంట్లోనే ఉండి చేయగలిగే వ్యాపారం ఏదైనా ఉందా అని అన్వేషిస్తుంటారు. అలాంటివారికోసమే ఈ ఐడియా. పల్లె, పట్టణం, సిటీ ఎక్కడ నుంచిట్కనా ఈ పని చేసుకోవచ్చు. పెట్టుబడి పెట్టడానికి ఎక్కువ డబ్బు లేదని బాధపడేవారికి రైల్వే టికెట్ బుకింగ్ వ్యాపారం బెస్ట్ ఛాయిస్. ప్రతి నెలా ఎక్కువ శ్రమపడకుండానే లక్షల రూపాయలు సంపాదించవచ్చు. అందుకోసం మీరు ముందుగా రైల్వే ఏజెంట్‌గా అవకాశం సంపాదించాలి. అది కూడా చాలా సింపుల్.

భారతీయ రైల్వే ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్ అని చాలామందికి తెలిసే ఉంటుంది. సామాన్యులు తక్కువ ఖర్చుతో ఎక్కడికైనా ప్రయాణించగలిగే రవాణా వ్యవస్థ ఇదొక్కటే. ఇక రైళ్లలో టికెట్ బుకింగ్ కోసం ఎంత పోటీ ఉంటుందో మీకు తెలిసే ఉంటుంది. ఏడాది మొత్తం ఒకే తరహా డిమాండ్ ఉన్నది రైల్వే టికెట్లకు ఒక్కటే. ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (%×=జుజ%) ప్రయాణీకులకు టికెట్ బుకింగ్ సహా అనేక సౌకర్యాలను అందిస్తుందని తెలీనివారుండరు. అయితే, ఏజెంట్‌గా మారితే రైల్వే టికెట్ బుకింగ్ వ్యాపారం ప్రారంభించవచ్చని అతి తక్కువ మందికే తెలుసు.

రైల్వే టికెట్ కౌంటర్‌లో క్లర్కులు టిక్కెట్లు జారీ చేసినట్లే టికెట్ ఏజెంట్లు కూడా ప్రయాణీకులకు రైల్వే టిక్కెట్లు జారీ చేయాలి. 18 ఏళ్లు నిండిన వారెవరైనా అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి ఏజెంట్ అవకాశం కోసం నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. కానీ, మీకు ఒక షాప్, కంప్యూటర్, ప్రింటర్, ఇంటర్నెట్ కనెక్షన్, వీటిని ఆపరేట్ చేయగలిగే కనీస నైపుణ్యం ఉందనే రుజువులు సమర్పించాల్సి ఉంటుంది. తర్వాత కేవలం రూ.3999 రుసుము చెల్లిస్తే చాలు. రైల్వే టికెట్ బుకింగ్ ఏజెంట్ అవుతారు. ఒక్కసారి ఈ అవకాశం వస్తే ఈ పనిచేస్తూ ప్రతి నెలా లక్షల రూపాయలు సంపాదించవచ్చు.

రిజిస్ట్రేషన్ రుసుము ఎంత?...టికెట్ ఏజెంట్ కావాలంటే సంవత్సరకాల వ్యవధికి కట్టాల్సిన రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 3,999. 2 సంవత్సరాలకు అయితే ఫీజు మొత్తం రూ. 6,999. మీరు రెండు సంవత్సరాలు ఏజెంట్‌గా పనిచేయాలని కోరుకుంటున్నారా లేదా ఒక సంవత్సరం మాత్రమే ఏజెంట్‌గా ఉండాలనుకుంటున్నారా అనేది మీ ఇష్టం. ఈ రుసుమును జమ చేసిన తర్వాత మీరు ఏజెంట్‌గా రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ పొందుతారు. ఆ తర్వాత మీరు రైల్వే కింద టికెట్ ఏజెంట్‌గా పనిచేయడం మొదలుపెట్టవచ్చు.


నెలలో ఎన్ని టిక్కెట్లు అమ్మవచ్చు?.. టికెట్ ఏజెంట్ అయిన తర్వాత మీరు ఒక నెలలో 100 టిక్కెట్లను బుక్ చేస్తే ఒక్కో టికెట్‌పై రైల్వేకు రూ. 10 రుసుము చెల్లించాలి. 101 నుంచి 300 టిక్కెట్లు బుక్ చేస్తే ఒక్కో టికెట్‌పై రూ.8 రుసుము చెల్లించాలి. నెలలో 300 కంటే ఎక్కువ టికెట్లు బుక్ చేస్తే ఒక్కో టికెట్ కు రూ.5 చొప్పున రుసుము చెల్లించాల్సి ఉంటుంది. మీరు ఒక నెలలో ఎన్ని టిక్కెట్లనైనా బుక్ చేసుకోవచ్చు. అంటే టికెట్ బుకింగ్‌పై ఎటువంటి పరిమితి లేదు. ఏజెంట్‌గా నమోదైన ఎవరైనా 15 నిమిషాల్లోనే తక్షణ టికెట్ బుకింగ్ సౌకర్యం పొందుతారు.

ఎంత కమిషన్ వస్తుంది?.. నాన్ ఏసీ కోచ్ టికెట్ బుక్ చేసుకుంటే మీకు ఒక్కో టికెట్ కు 20 రూపాయల కమీషన్ లభిస్తుంది. ఏసీ క్లాస్ టికెట్ బుక్ చేసుకుంటే ఒక్కో టికెట్ కు 40 రూపాయల కమీషన్ వస్తుంది. ఇది మాత్రమే కాదు. ప్రతి టికెట్ ధరలో ఒక శాతం ఏజెంట్‌కు లభిస్తుంది. ఈ పని మొదలుపెట్టాక ప్రతి నెలా మినిమం రూ.85వేలు సంపాదించవచ్చు. ఏజెంట్ కావడం వల్ల కలిగే అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే టిక్కెట్ల బుకింగ్‌పై ఎటువంటి పరిమితి లేదు. మీరు ఎంత ఎక్కువ టిక్కెట్లు బుక్ చేసుకుంటే అంత ఎక్కువగా సంపాదించగలుగుతారు. ఇదే కాకుండా ఏజెంట్లు 15 నిమిషాల్లోనే టిక్కెట్లను బుక్ చేసుకునే అవకాశాన్ని పొందుతారు. వీళ్లు దేశీయ రైల్వే టికెట్ బుకింగ్‌తో పాటు అంతర్జాతీయ రైల్వే టిక్కెట్లను కూడా బుక్ చేసుకోవచ్చు.









గత వారం వరుసగా ఆరు రోజుల పాటు భారీ ఎత్తున పెరిగిన భారత స్టాక్ మార్కెట్లు ఇవాళ భారీ నష్టాల బాటన పయనించాయి. నిన్న నిఫ్టీ 10 పాయింట్లు, సెన్సెక్స్ 32 పాయింట్ల లాభంతో గట్టెక్కగా, ఇవాళ బుల్ దెబ్బకు బేర్ మాన్నాయి. ఇవాళ నిఫ్టీ 181 పాయింట్లు కోల్పోగా, సెన్సెక్స్ 728 పాయింట్లు నష్ట పోయింది. నిన్న బ్యాంక్ నిఫ్టీ ఇండెక్స్ 97 పాయింట్లు కోల్పోగా, ఇవాళ ఉదయం నుంచీ నష్టాల్లో కొనసాగింది. చివరికి 398 పాయింట్ల నష్టంతో ముగించింది. నిన్న అమెరికా మార్కెట్లు స్వల్ప లాభాల్లో ముగిశాయి. డౌజోన్స్ 4 పాయింట్ల లాభంతో ఫ్లాట్‌గా ముగియగా, ఎస్అండ్‌పీ సూచీ 13 పాయింట్లు , నాస్‌డాక్ 0.46 శాతం లాభపడ్డాయి. ఇటు, ఆసియా–పసిఫిక్ మార్కెట్లు ఇవాళ లాభాల్లో ట్రేడయ్యాయి. జపాన్ నిక్కీ 0.71 శాతం, హాంకాంగ్ హాంగెసెంగ్ 0.60 శాతం లాభంతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 72.73 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 85.72 వద్ద కొనసాగుతోంది. ఈక్విటీ బెంచ్‌మార్క్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ ఏడు సెషన్ల ర్యాలీ తర్వాత ఇవాళ తిరోగమనం బాట పట్టాయి. టారిఫ్ విధానాలపై స్పష్టత లేకపోవడంతో పెట్టుబడిదారులు లాభాల బుకింగ్‌ను ఆశ్రయించారు. మార్కెట్లు ఉదయం ప్రారంభం కాగానే నిఫ్టీ 67.85 పాయింట్లు పెరిగి 23,736.50 కి చేరుకున్న తర్వాత కీలకమైన 23,600 మార్కు కంటే దిగువకు పడిపోయి 23,486 వద్ద స్థిరపడింది. ఇక, సెన్సెక్స్ విషయానికొస్తే, ఈ ఉదయం స్థిరంగా ప్రారంభమైన సెన్సెక్స్, ఇంట్రాడేలో 150.68 పాయింట్లు లాభపడి 78,167.87 గరిష్ట స్థాయిని తాకింది. అయితే, ఎంపిక చేసిన హెవీ వెయిట్ స్టాక్‌లలో అమ్మకాల ఒత్తిడి ఇండెక్స్‌ను 77,288.50 కనిష్ట స్థాయికి చేర్చాయి. వెనుకబడిన వాటిలో, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, సిప్లా, యాక్సిస్ బ్యాంక్, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ వంటివి సూచీలపై ప్రభావం చూపాయి.







**చపాతీలో ఉండే డైటరీ ఫైబర్ మన జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. ప్రేగుల కదిలికలను కూడా మంచి ఉపయోగపడుతుంది. మరీ ముఖ్యంగా మల బద్ధకాన్ని తగ్గిస్తుంది. హై ఫైబర్ మన కడుపును ఎక్కువ సేపు నిండుగా ఉండేలా చేస్తుంది.**

రాత్రిళ్లు చపాతి తింటున్నారా? అయితే ఇది మీకోసమే.. బరువు తగ్గాలనుకునే వాళ్లు.. ఆరోగ్యంగా ఉండాలనుకునే వాళ్లు తమ డైట్ నుంచి రైస్‌ను తీసేసి చపాతీ తింటూ ఉంటారు. కొంతమంది ప్రతీ రోజూ రాత్రి చపాతీ తింటూ ఉంటారు. రెండు లేదా మూడు చపాతీలు తిని భోజనాన్ని ముగిస్తుంటారు. ఇలా ప్రతీ రోజూ రాత్రి చపాతీ తినటం ఎంత వరకు మేలు?.. రాత్రి పూట చపాతీ తినటం లాభమా.. నష్టమా.. అంటే కచ్చితంగా లాభమే. నూటికి నూరు శాతం గోధుమలతో చేసిన చపాతీ తినటం వల్ల చాలా రకాల లాభాలు ఉన్నాయి.జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది.. రాత్రిళ్లు మన జీర్ణ వ్యవస్థ చాలా బలహీనంగా పని చేస్తుంది. అలాంటి టైంలో దాన్ని ఫుల్ చేస్తే ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అందుకే మితంగా మన శరీరానికి సరిపోయేంత చపాతీలను తింటే చాలా మేలు జరుగుతుంది. చపాతీలో ఉండే డైటరీ ఫైబర్ మన జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. ప్రేగుల కదిలికలను కూడా మంచి ఉపయోగపడుతుంది. మరీ ముఖ్యంగా మల బద్ధకాన్ని తగ్గిస్తుంది. హై ఫైబర్ మన కడుపును ఎక్కువ సేపు నిండుగా ఉండేలా చేస్తుంది. తద్వారా రాత్రిళ్లు మళ్లీ ఆహారం తినాలనే బాధ తప్పుతుంది. చపాతీలో ఉండే కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్స్ అరగడానికి ఎక్కువ టైం తీసుకుంటాయి. మెల్లమెల్లగా శరీరానికి శక్తిని అందజేస్తాయి. రాత్రిళ్లు జీర్ణ వ్యవస్థపై తక్కువ ఒత్తిడి పడటం వల్ల నిద్ర చక్కగా పడుతుంది. బ్లడ్ షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది.. చపాతిలో.. లో గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. అది మన రక్తంలోని చక్కెరల నిల్వలను అదుపులో ఉంచుతుంది. రాత్రిళ్లు రక్తంలో చక్కెర శాతం పెరగకుండా చూసుకుంటుంది. చపాతీ తినటం వల్ల గుండె ఆరోగ్యంగా కూడా ఉంటుంది. చపాతీల కారణంగా కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. దాని వల్ల గుండెకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. అలాగని ఇష్టం వచ్చినట్లు చపాతీలను తినటం కూడా సరికాదు.. వంద గ్రాముల రైస్‌లో ఉండే దానికంటే చపాతీలో ఎక్కువ క్యాలరీలు ఉంటాయి. అందుకని తక్కువ మొత్తంలో తీసుకుంటే మంచింది. లేదంటే బరువు పెరిగే అవకాశం ఉంది.




వేసవి కాలంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా.. ఆరోగ్య పరిస్థితి పూర్తిగా తలకిందులవుతోంది. కరోనా వచ్చి వెళ్లిన తర్వాత.. ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఈ విషయం అందరికి తెలిసిందే.వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. దీంతో డీ హైడ్రేషన్, అలసట, సన్ స్ట్రోక్ తదితర సమస్యలను చుట్టుముడతాయి. అలాంటి వేళ.. శరీరానికి చలువ చేసే ఆహారం, పానీయాలను తీసుకోవాల్సి ఉంటుందని ఆరోగ్య నిపుణులు కీలక సూచినలు చేస్తున్నారు. టి శాతం అధికంగా ఉండే పండ్లు.. పుచ్చకాయ, బత్తాయి, ద్రాక్ష వంటి ఆహార పదార్థాలు తీసుకోవాలి. ఇవి శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతాయి. పుచ్చకాయలో 92 శాతం నీరు ఉంటుంది. ద్రాక్ష కాయల్లో అధికంగా నీటితోపాటు విటమిన్ సీ ఉంటుంది. యాంటీఆక్సిడెంట్లను సైతం ఇవి అందిస్తాయి. ఇక బత్తాయి రసం శరీర ఉష్ణోగ్రతలను సమతుల్యంగా ఉంచడంలో సహాయ పడుతోంది. ఇక కూరగాయా విషయానికి వస్తే.. క్యారెట్, టమాటాలోపాటు దోసకాయలు తీసుకోవాలి. వీటిలో నీటి శాతంతోపాటు విటమిన్ సీ సైతం అధికంగా ఉంటుంది. వీటిని సలాడ్‌లగా చేసుకొని తీసుకొంటే.. ఆరోగ్యానికి మంచిది.

పెరుగు లేదా మజ్జిగ తీసుకోవాల్సి. పెరగులో ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరుస్తోంది. అలాగే శరీరాన్ని సైతం చల్లబరస్తోంది. ఇక మజ్జిగలో ఉప్పు, జలకర్ర వేసుకొని తాగడం వల్ల..ఎండ వేడి తీవ్ర వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గించుకోవచ్చు. ఆ క్రమంలో రోజుకు ఒక గ్లాస్ మజ్జిగ తీసుకోవడం వల్ల శరీరాన్ని కూల్ కూల్‌గా ఉంచుతోంది.

అలాగే కొబ్బరి నీళ్లు తీసుకోవచ్చు. వీటిలో ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. ఇవి శరీరంలో నీటి సమతుల్యతను కాపాడుతోంది. ఒక గ్లాసు కొబ్బరి నీళ్లు తాగడం వల్ల డీహైడ్రేషన్‌ను నివారించవచ్చు. దీంతో శరీరం తాజాగా ఉంటుంది.బార్లీ, రాగి జావా వంటివి శరీరాన్ని చల్లబరుస్తాయి. రాగి జావాలో చిటికెడు పంచదార లేదా ఉప్పు కలిపి తాగితే శరీరంలోని వేడిని నియంత్రిస్తుంది. ఇవి శక్తిని తక్షణ శక్తిని ఇవ్వడంతో పాటు జీర్ణక్రియను సులభం చేస్తాయి.

వేసవి కాలం.. వీటిని తీసుకోక పోవడం ఉత్తమం..మసాలాలు, నూనెతో చేసిన ఆహారం, మద్యం వంటివి తీసుకోకూడదు. ఎందుకంటే ఆయా ఆహార పదార్థాలు శరీరంలో వేడిని పెంచుతాయి. అందువల్ల వీటిని సాధ్యమైనంత దూరంగా ఉండాలి. అలాగే వేసవిలో కాటన్ దుస్తులు వాడుతూ.. తేలికగా జీర్ణమయ్యే అహారాన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చు. వేసవిలో రోజుకు రెండు నుంచి మూడు లీటర్ల నీటిని తీసుకోవడం వల్ల శరీరంలోని వేడిని దూరం చేస్తుంది.

# కాంగ్రెస్ పార్టీలో కొత్త .. పాత తేడాలు లేవు.. అందరూ సమానమే

- పార్టీబలోపేతం కోసం సమిష్టి కృషిచేద్దాం
- జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు



జనగామజిల్లా/రఘునాథపల్లి/( అక్షర%శీ% న్యూస్)మార్చి 27: స్టేషన్ ఘనపూర్ ని యోజకవర్గంలోని కాంగ్రెస్ క్యాడర్లో సమన్వయంతో కూడిన సంపూర్ణ సంతృప్తి ఉందని, పార్టీలో కొత్త..పాత తేడాలకు తావు లేదని..పార్టీని క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేయడానికి అందరూ సమన్వయంతో సమిష్టిగా కృషి చేస్తున్నారని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. రఘునాథపల్లిలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపి కడియం కావ్య నియోజకవర్గంలో రూ.800 కోట్ల అబివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయించిన విషయం అందరికి తెలిసిందేనని అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు టీపీసీసీ వేసిన మండల, గ్రామ కమిటీలే ఉన్నాయని, మండల, గ్రామ పార్టీ నిర్ణయించిన వారికే ఇందిరమ్మ కమిటీలో చోటు కల్పించారని. అలాగే వ్యవసాయ మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ పదవులు సీనియ నాయకులనే వరించాయని వివరించారు. నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలు గాని, కొత్త.. పాత.. తేడాలు లేవని, అభివృద్ధితో పాటు పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కడియం కావ్యకు సంపూర్ణ సహకారం అందించడమే లక్ష్యంగా అందరూ సమిష్టిగా పని చేస్తున్నరనడంలో ఎలాంటి సందేహాలు లేవని స్పష్టం చేశారు. సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్, ఎండి. బాషుమియా, గాదె మహేందర్ రెడ్డి, లోనే శ్రావణ్ కుమార్, వెంకట రెడ్డి, బిర్రు మధు, కడారి రవి, కృష్ణ, రవి, వడ్లకొండ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో పలు కార్యక్రమాలకు పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల..





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 27 (అక్షరంన్యూస్)

పాల్వంచలో గురువారం జరిగిన పలు దశ దిన కర్మల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, సంతాపం తెలిపారు.పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురంలో రిటైర్డ్ హెడ్ మాస్టర్ బండపల్లి వీరయ్య ఇటీవల మరణించారు. గురువారం జరిగిన దశదిన కర్మల్లో కొత్వాల పాల్గొని సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు.

పాల్వంచ పట్టణ పరిధిలని సీతారాంపట్నం లో మెట్టు బసవా రెడ్డి, మెట్టు వీరా రెడ్డి, మెట్టు శ్రీనివాసరెడ్డి ల తండ్రి దశదిన కర్మల్లో కొత్వాల పాల్గొని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, వై. వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, దారా చిరంజీవి, బానోత్ బాలాజీ, గంధం పెద్ద రామయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎం పి వద్దిరాజుకి టియుడబ్ల్యుజె (ఐజెయు) ధన్యవాదాలు.

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మార్చి 27 (అక్షరంన్యూస్)

జర్నలిస్టులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసే రైల్వే రాయితీ పాస్ లను పున:రుద్దరించాలని డిమాండ్ చేస్తూ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గురువారం రాజ్యసభలో ప్రస్తావించినందుకు టియుడబ్ల్యుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా కమిటి ఒక ప్ర కటనలో ప్రత్యేక క్రతజ్ఞతలు తెలిపింది. కరోనా మహమ్మరి సోకకముందు అక్రిడేషన్ కార్డు కలిగిన ప్రతి జర్నలిస్టులకు రైలు లో ప్రయాణిస్తే 50శాతం రాయితీ ఉండేది. కరోనా అనంతరం ఈ రాయితీని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసి రైల్వే రాయితీ పాస్ లను జారీ చేసే పక్రియను నిలిపివేసింది.దీనిని పున:రుద్దరించాలని డిమాండ్ చేస్తూ టియుడబ్ల్యుజె (ఐజెయు ) గత అయిదేళ్ళుగా పలు మార్లు ఎంపి లకు విజ్ఞప్తి చేసంది.రాజ్యసభసభ్యులు వద్దిరాజు తోపాటు రేణుకచౌదరి,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి ,జిల్లాకు విచ్చేసిన మెదక్ ఎంపి రఘునందన రావు కు సైతం కలిసి విన్నవించడం జరిగింది.అయితే ఈవిషయాన్ని గురువారం రాజ్యసభలో ప్రస్తావించడంతో పాటు కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసి ప్రత్యేకంగా విన్నవించిన వద్దిరాజు రవిచంద్రకు టియుడబ్ల్యుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు ప్రత్యేక క్రతజ్ఞతలు తెలిపారు.

# 23వ డివిజన్ లో రంజాన్ తోఫా పంపిణీ...







- లౌకికవాదం ప్రమాదంలో పడింది ..
- డాక్టర్ షేక్ రెహానా బేగం, నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 27 (అక్షరంన్యూస్)

దేశంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారత దేశ విశిష్టతకు నిదర్శనంగా వున్న లౌకికవాదం ప్రమాదంలో పడింది అని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నగర ప్రముఖ డాక్టర్ షేక్ రెహానా బేగం ఆందోళన వ్యక్తం చేశారు . సిపిఎం పార్టీ ఖమ్మం వన్ టౌన్ పరిధిలోని 23వ డివిజన్ లో రంజాన్ సందర్భంగా పెద్ద ఎత్తున తోఫాలు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అన్ని దేశాల టెక్నాలజీ, సైన్స్ సహాయంతో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తుంటే బీజేపీ పాలనాలోని భారత దేశం మాత్రం మతం, కులం పేరుతో దేశాన్ని భ్రష్టు పట్టించే పనిలో బీజేపీ నాయకులు తలమునకలై ఉన్నారు అని ఆరోపించారు. కరోనా సమయంలో పేద ప్రజలను ఆదుకునేందుకు కేరళ ప్రభుత్వం ఉచితంగా అన్ని నిత్యావసర వస్తువులు అందజేశారు అని కానీ మోడీ ప్రభుత్వం బడా కార్పొరేట్ సంస్థలకు రుణమాఫీ చేసే పనిలో వుంది అని ఆరోపించారు. లౌకికవాద భారతదేశాన్ని ఒక మతోన్మాద దేశంగా మార్చడానికి బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు అని దేశ ప్రజలు వీరి ఆగడాలపై జాగ్రత్తగా వుండాల్సిన అవసరం కనిపిస్తోందని అని తెలిపారు. వేల సంవత్సరాల నుండి భారత దేశంలో అన్ని మతాల వారు భాయ్ భాయ్ గా కలిసి వున్నారని కానీ ఇప్పుడు బీజేపీ అధికారంలోకి వచ్చాన తర్వాత మత ఘర్షణలు బాగా పెరిగాయి అని విమర్శించారు. రాబోయే కాలంలో దేశాన్ని ఐక్యంగా వుంచి లౌకిక ప్రజాస్వామ్యాన్ని ముందుకు తీసుకొనిపోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, డివిజన్ సెక్రటరీ వై విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు ఎం ఏ జబ్బర్, ఎస్ కె మీరా సాహిబ్, వన్ టౌన్ కార్యదర్శి ఎస్ కె నాగులు మీరా, నాయకులు తంగిరాల శ్రీకాంత్, హరిష్ , బేగం, అజితా, రవి, నాగేశ్వరరావు, సుధాకర్, జగన్ మోహన్ రావు, సత్తార్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ సంస్థ బాధితులకు ప్రభుత్వమే న్యాయం చేయాలి..

అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు తాటి వెంకటేశ్వర్లు, యర్ర బాబు.






ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 27 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ సంస్థ బాధితులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే న్యాయం చేయాలని తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు తాటి వెంకటేశ్వర్లు, యర్ర బాబు డిమాండ్ చేశారు. తెలంగాణ అగ్రిగోల్డ్ బాదితుల సంఘం ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం గురువారం ఖమ్మంలోని గిరి ప్రసాద్ భవనంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తాటి వెంకటేశ్వర్లు, యర్ర బాబు మాట్లాడుతూ 1995లో ప్రారంభించిన అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్లు చేస్తే ఎక్కువ లాభాలు వుంటాయని నమ్మించి, డిపాజిట్లు పేరుతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో దాదాపు 5 వేల కోట్ల రూపాయలు వసూలు చేసి పలు కంపెనీలను ప్రారంభించారని, ఆ డబ్బులతో స్థలాలు, రిసార్ట్స్ నిర్మించారని తెలిపారు. 2015లో డిపాజిట్ దారులకు డబ్బులు తిరిగి ఇవ్వాల్సి వచ్చినప్పుడు అగ్రిగోల్డ్ కంపెనీ యాజమాన్యం చేతులు ఎత్తి వేసిందని విమర్శించారు. బాధితులు ఆందోళన చేయడంతో మేనేజిమెంట్‌ను అరెస్టు చేసి గత ప్రభుత్వాలు చేతులు దులుపుకున్నదని, తమ కష్టార్జితం నష్టపోయామని, మోసపోయామని కొంతమంది డిపాజిట్ దారులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్ చేసిన నగదు ఐదు వందల కోట్ల రూపాయల వరకు ఉంటాయని, తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ ఆస్తుల విలువ వెయ్యి కోట్లకు పైగా ఉంటాయని వారన్నారు. అగ్రిగోల్డ్ కంపెనీ మూతపడి పది సంవత్సరాలు గడిచినా బాధితులకు న్యాయం జరగలేదని, ఇటీవల కాలంలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మెమోరాండం ఇవ్వడంతో అగ్రిగోల్డ్ సమస్యపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, అగ్రిగోల్డ్ ఆస్తులన్నింటిని వేలం వేసి బాధితులకు డబ్బులు చెల్లిస్తామని హామీ ఇచ్చారని, కానీ ఆదిశగా నేటి వరకు ఎలాంటి చర్యలు చెపట్టలేదని అన్నారు. వెంటనే అగ్రిగోల్డ్ బాధితులకు డబ్బులు చెల్లించి రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గోగుల వెంకటేశ్వర్లు, సహాయ అధ్యక్షులు మేకల శ్రీను, ఇటికల రామకృష్ణ , కార్యవర్గ సభ్యురాలు నల్లబోలు సునీత, మునగంటి వీర బ్రహ్మచారి, ఎస్.డి పాషా, మైలవరపు లక్ష్మి నారాయణ, కట్ల సతీష్, వి.రాజు, కృష్ణయ్య, లక్ష్మి, హేమవతి, అనసూర్య, పి.రమాదేవి, నరసింహ చారి, సురేష్, మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన పంటలకు ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం ఇవ్వాలి

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)

మార్చి 27: ఎండిన పంటలకు ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తు సిపిఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రంను తహసీల్దార్ మోహ్సిన్ కు అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గం గాపురం మహేందర్, బీమగోని చంద్రయ్య, పొదల నాగరాజు, వంగ సత్తిరెడ్డి, కాసాని పుల్లయ్య, పోషబోయిన అంజయ్య, వెం కటేశ్వర్లు, పొదల లవకుమార్, వంగాల ఎల్లేష్, అంబాల మహేందర్, పులిగిల్ల రాజు, మద్దెల నర్సింగం, కాసాని యాకలక్ష్మి, మద్దెల లలిత తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలంలో కుప్పకూలిన ఐదంతస్తుల భవన నిర్మాణం ప్రాంతాన్ని సందర్శించిన రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల







**బాధితులను పరామర్శించిన కొత్వాల..**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 27 (అక్షరంన్యూస్)

భద్రాచలంలో బుధవారం కుప్పకూలిన ఐదంతస్తుల భవన నిర్మాణ ప్రాంతాన్ని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సందర్శించారు. గురువారం భద్రాచలంలోని భవనం కుప్పకూలిన ప్రాంతాన్ని, మృతులను వెలికితీసే రెస్క్యూ ఆపరేషన్ ను కొత్వాల పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సహాయకచర్యల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్ పి రోహిత్ రాజ్ లతో పాటు జిల్లా యంత్రాంగం మొత్తం నిమగ్నమైవున్నదన్నారు. ఆచూకీ లభ్యం కానీ ఉపేందర్ కోసం రెస్క్యూ ఆపరేషన్ జరుగుతున్నదని, త్వరతగతిన ఆచూకీ తెలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితుల కుటుంబాలను ఆదుకునేలా చర్యలు తీసుకుంటున్నదని, ఎవ్వరూ అధైర్యపడవద్దని కొత్వాల తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్వాల తోపాటు మాజీ జెడ్పీ టిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్జి. యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వై. వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సంక్షోభ సవాళ్లు !

మార్చి 27 (అక్షరంన్యూస్)

వ్యవసాయాభివృద్ధికి ఎంతచేసినా తక్కువే. ధాన్యం పండిస్తున్న రైతన్నలను కాపాడుకుంటేనే మనకు నోట్లోకి ముద్దపోతుంది. కార్పోఏట్ కంపెనీలను మించి వారికి రాయితీలు ఇవ్వడం కూడా మంచిదే. వ్యవసాయికంగా దేశాన్ని బలోపేతం చేస్తే..అనుబంధరంగాలను ప్రోత్సహిస్తే దేశంలో ఆకలిచావులు ఉండవు. ధాన్యానికి కొదవ ఉండదు. పండిన పంటలను తక్కువ ధరలకు ప్రజలకు అందించేలా కూడా కార్యాచరణ ఉండాలి. ఈ విషయంలో కేంద్ర రాష్ట్రాలు కలిసి వ్యవసాయాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి బృహత్ ప్రణాళిక రచించాలి. వ్యవసాయానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. సబ్సిడీలు అందిస్తున్నారు. ధాన్యం సజావుగానే కొంటున్నామని అంటున్నారు. పాలకులు, ప్రతిపక్ష నేతలు రైతుజపం చేస్తున్నా వారి జీవితాలు మాత్రం బాగుపడడం లేదు. నిరతంర ఉచిత విద్యుత్ ఇస్తున్న తెలంగాణ తరహాలో దేశవ్యాప్తంగా ఇస్తామని అప్పట్లో కెసిఆర్ ప్రకటించారు. అయితే ఇదొక్కటే సరిపోదు. నదుల అనుసంధానం ద్వారా ముందుగా నిరంతరంగా నీటి సరఫరా జరగాలి. ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి. పండించిన పంటలను సక్రమంగా కొనుగోలు చేయాలి. పంటలు కొనుగోల చేయకుండా ఉచిత విద్యుత్,నీటితీరువా రద్దు, రైతుభరోసా వంటి కార్యక్రమాలు అమలు చేసినా లాభం లేదు. ఇకపోతే ఉచిత విద్యుత్ ఇస్తున్న కారణంగా...సరఫరాకు తగ్గట్లుగా ఉత్పత్తి కూడా ముఖ్యమే. దేశంలో సరిపడా విద్యుత్ ఉందా లేదా అన్న ఆలోచన చేయాలి. ఉత్పత్తి అవకాశాలు పెంచుకోవాలి. సోలార్ విద్యుత్కు ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడే విద్యుత్ సమృద్ధిగా లభ్యత కాగలదు. అనేక గ్రామాలకు, ఇప్పటికీ విద్యుత్ సరఫరా లేదు. అలాంటప్పుడు పంపిణీతో పాటు, లభ్యత కూడా సవాల్ కానుంది. ముందుగా దేశంలో నిరంతర విద్యుత్ ఉత్పత్తి కోసం కృషి జరగాలి. ఉన్న విద్యుత్ను ఇప్పుడు సరఫరా చేయడానికే సరిపోదు. విద్యతు ఉత్పాదకత పెంచకుండా ఉచిత విద్యుత్ సాధ్యం కాదని కూడా పాలకులు తెలుసుకోవాలి. అయితే రైతుల ఆత్మహత్యలపై నివేదికలను పట్టించుకోవడం లేదు. అధికశాతం ప్రజల జీవనాధారమైన వ్యవసాయరంగం పట్ల, రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ బిల్లుకు నడుం బిగించిన కేంద్రం రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తోందన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ అంతా ఇక కేంద్రం చేతిలోకి వెళితే రాష్ట్రాలపై విద్యుత్ భారం తడిసి మోపెడు కానుంది. వ్యవసాయ రంగంపై ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్నామని, అగ్రి బేస్డ్, ప్రాసెసింగ్ పై దృష్టి పెట్టామని, వంటనూనె గింజల ఉత్పత్తిపైనా ప్రధాని మోడీ గతంలో చేసిన ప్రకటన ఎలాంటి పురోగతి సాధించలేదు. ఎందుకంటే ఏడున్నరేళ్లుగా ఈ రంగంలో మార్పులు ఉంటే అన్నధాన్యాల ధరలు దిగి రావాలి. కానీ అలాంటి దేమీ లేదు. నిజానికి రైతులు ఉద్యమించడం వల్ల..మోడీ సాగుచట్టాలను ఉపసంహరించు కున్నారు. ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లు సాగక రైతులు ఆందోళనకు గురవుతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదు. ఇంతకన్నా నిర్లక్ష్యం మరోటి ఉండదు. ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న రైతులు కాడి దించితే మనకు కడుపులో ముద్దకూడా దిగదని గుర్తించాలి. ఈ కార్పోరేట్ల ఉత్పత్తులు మన ఆకలి తీర్చవని తెలుసుకోవాలి. రైతులకు సంబంధించి తీసుకుంటున్న చర్యలు ఫలితం ఇవ్వడం లేదు. ఇలాంటి సందర్భంలో రైతులకు మేలు చేయాలనుకుంటే సాగుచట్టాలపై విస్తృతంగా దేశవ్యాప్తంగా కాకున్నా కనీసం పార్లమెంటులో చర్చ సాగేది. నిజానికి దేశంలో నూనెగింజల ఉత్పత్తి పెరిగితే నూనెధరల పెరుగుదల జరిగేది కాదు. అందుకే వ్యవసాయ రంగం పురోగమించ డానికి తీసుకుంటున్న చర్యలు మాత్రం గొప్పగా లేవనే చెప్పాలి. ప్రధానంగా దిగుబడులు తీవ్రంగా దెబ్బతీస్తున్నా వాటిని నిరోధించి, దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడంలో కేంద్రం విఫలం అవుతోంది. వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను తగ్గించి, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, గిట్టుబాటు ధరలు కల్పించడం వంటివన్నీ మాటలకే పరిమితం అయ్యాయి. దేశంలో వ్యవసాయరంగం అత్యంత సంక్షోభంలో కూరుకుని పోయి ఉన్న సమయంలో ఈ భారీ దిగుమతులు జరగడం గమనార్హం. చెప్పాలంటే, ఇంత భారీ మొత్తం దిగుమతుల కోసం ఖర్చు చేయకుండా, భారతీయ రైతారగంపై ఖర్చు చేసి ఉంటే పరిస్థితి ఎంతోకొంత మెరుగుపడి ఉండేది. అన్ని ప్రభుత్వాలూ రైతన్నను ఆదుకోవడం గురించీ, వ్యవసాయాభివృద్ధి గురించీ గొప్ప ఉపన్యాసాలు, హామీలు ఇవ్వడంతోనే సరిపెడు తున్నాయనే విషయం వాస్తవ పరిస్థితులను గమనించినప్పుడు అర్థం అవుతుంది. కేవలం ఒక్క సంవత్స రంలోనే దేశీయ వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్కన్నా మూడు రెట్లు ఎక్కువగా ఆహార ధాన్యాలను మనం దిగుమతి చేసుకున్నామంటే, మన నేతలు ఆ రంగం పట్ల ఎంత శ్రద్ధ పెడుతున్నారో అర్థమవుతుంది. హరిత విప్లవం నుంచి లబ్ధిపొంది, ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించిన దేశం ఇప్పుడు ఆ ఫలాలను నిర్లక్ష్యంగా జారవిడుచుకుంటూ, ఆహార ధాన్యాల దిగుమతిదారు అవుతోంది. పసుపు విప్లవాన్ని అది కావాలని ధ్వంసం చేసిన కారణంగా ఏర్పడిన ఫలితాల నుంచి మనం ఎలాంటి పాఠాలనూ నేర్చుకోలేదు. వంట నూనెల విషయంలో ఈ విప్లవం కారణంగా స్వయం సమృద్ధి సాధించిన మనం దశలవారీగా దిగుమతి సుంకాన్ని దాదాపుగా సున్నాకు దించిన నేపథ్యంలో మార్కెట్లోకి దిగుమతి ఉత్పత్తులు వెల్లువలా వచ్చిపడ్డాయి. వంట నూనెలు 60 శాతం దిగుమతి చేసుకుంటున్నాం. పెరుగుతున్న ఆహార ధరలను నియంత్రించేందుకు దిగుమతులు అవసరమన్న వాదనను అడ్డం పెట్టుకొని, విధానకర్తలు చౌకైన, సబ్సిడీ ఇచ్చిన వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను అనుమతిస్తున్నారు. దేశంలో మంచి పంటలు పండి నప్పటికీ, దిగుమతులు వెల్లువలా వచ్చి పడుతున్నాయి. దిగుమతులు ఎంత ఎక్కువగా వచ్చి పడితే, అది అంతగా సన్నకారు రైతుల జీవనోపాధిపై వేటు పడుతుంది. తమ ఉత్పత్తిని అమ్ముకోలేక, సన్నకారు రైతులు వ్యవసాయాన్ని వదిలి, చిన్నచిన్న ఉద్యోగాల కోసం పట్టణ ప్రాంతాలకు వలుసపెడుతున్నారు. దేశంలో ఉపాధి సృష్టి జరుగని పరిస్థితిలో, సన్నకారు రైతులను పట్టణాలకు వెళ్ళే పరిస్థితులు సృష్టించడమన్నది ఆర్ధికంగా అర్ధరహితమైన విషయం.

# ఆహారధాన్యాల దిగుమతులు

**దేశీయంగా రైతుకు సవాల్**

న్యూఢిల్లీ,మార్చి27(అక్షరంన్యూస్)

దేశంలో ఆహార ధాన్యాల దిగుమతులపై దృష్టి సారించాలి. అంతేగాకుండా సమీక్షించుకోవాలి. మనదేశంలో అన్నిరకాల ధాన్యం పండుతున్న దిగుమతులు చేసుకోవడం, ఇక్కడి రైతులకు భరోసా లేకుండా చేయడం సరికాదు. అలాగే ప్రజలకు కూడా సరసమైన ధరలకు ఆహారా ధాన్యలు దక్కడం లేదని గుర్తించాలి. రైతులను ప్రోత్సహించడం ద్వారా అన్నిరకాల పంటలు పండించే అవకాశం ఉన్న భూములను ఉపయోగించుకోవాలి. రైతులను ప్రోత్సహిస్తే అన్నిరకాలు పంటలు పండిస్తారు.అందుకు మన భూములు అనుకూలంగా ఉన్నాయి.గతంలో రికార్డు స్థాయిలో 97 మిలియన్ టన్నుల గోధుమ ఉత్పత్తి అయిన నేపథ్యంలో, కేవలం 8 లక్షల టన్నుల గోధుమలను ఉక్రెయిన్, రష్యా నుంచి జీరో డ్యూటీతో దిగుమతి చేయడం ఆర్థికంగా అర్థరహితం. రైతులు గిట్టుబాటు ధర లేక ఉల్లిపాయలను వీధుల్లో పారేసిన ఘటనలు ఇంకా మనం మర్చిపోలేదు. ఇదిలా ఉండగా, గతంలో పండుగల సమయంలో ప్రభుత్వం 3 లక్షల టన్నుల చక్కెరను 25 శాతం డ్యూటీని తగ్గించి మరీ దిగుమతి చేసుకునేందుకు అనుమతించింది. పప్పు ధాన్యాలు దేశంలో విరగపండిన సమయంలో అది జరిగిందని నివేదిక వివరించింది. దీనితో ధరలు పడిపోయి, రైతులు అత్యంత చౌకగా తమ ఫలసాయాన్ని అమ్ముకోవలసి వచ్చింది.ఒక్క శనగ పప్పు మినహా మిగిలిన పప్పు ధాన్యాలు అన్నింటిపై రైతులకు లాభంలో మార్జిన్ 30 శాతం పడిపోయింది. ఇదే తరహా ధరలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. దేశంలో ఈసారి పండిన పెసర, కందిపప్పుకు కొనుగోలుదారులు లభ్యం కావడం లేదు. హోల్ సేల్ ధరలు పెరగకపోవడంతో పరిస్థితి ఆశాజనకంగా లేదు. భారత దేశం ఇప్పటికే లక్షల టన్నుల పప్పు ధాన్యాలను మొజాంబిక్ నుంచి దిగుమతి చేసుకునేందుకు ఒప్పందంపై సంతకాలు చేసింది. రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా నుంచి పప్పు ధాన్యాలు, నూనె గింజలను దిగుమతి చేసుకునేందుకు సంప్రదింపులు జరుపుతోంది. అమెరికా వ్యవసాయ శాఖ భారత్ సోయాబీన్ దిగుమతులను పెంచుకోవాలని సూచించ డంతో, వంట నూనెల దిగుమతులపై పెంచిన సుంకాన్ని గణనీయంగా తగ్గించడమంటే, వ్యవసాయ ఔట్సోర్సింగ్ అనేది మినహాయింపుగా కాక విధానమైపోయింది. ఇది మన ఆహార స్వయం పోషకత్వానికే కాదు కోట్లాది సన్నకారు రైతుల జీవనోపాధికి ముప్పుగా పరణమించింది. ఇలాంటి విధానాలను సమీక్షించుకోవాల్సిన సమయంఉంది. అప్పుడేరైతులకు మేలు జరుగుతుంది. ఆహారాన్ని దిగుమతి చేసుకోవడం అంటే నిరుద్యోగాన్ని దిగుమతి చేసుకోవడమే అన్న వాదనలో వాస్తవం గ్రహిచాలి.

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి..



జనగామ జిల్లా / రఘునాథపల్లి, /(అక్షరం న్యూస్ )మార్చి 27: సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ప్రధానోపాధ్యాయుడు సత్యనారయణ అన్నారు. మొబైల్ ఫోన్ల ద్వారా సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, విద్యార్థులు మాదక ద్రవ్యాల వాడకం పై మండలంలోని కంచనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివోఏలు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రంగోజు ఈశ్వరయ్య, ఐలేష్, వివోఏలు వసంత, రాజేశ్వరి, జ్యోతి, విజయ తదితరులు పాల్గొన్నారు.

# రాయితీపై మహిళ రైతులకు పనిముట్లు ఏవో భాస్కర్



ఓదెల /పెద్దపల్లి మార్చి 27(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని మహిళా రైతులందరకి సబ్సిడీపై పనిముట్లు కు అప్లై చేసుకోవాలని ఓదెల మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ తెలిపారు వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా స్మామ్ పథకం ద్వారా రాయితీపై మహిళా రైతులకు మాత్రమే మహిళల పేరు మీద నే భూమి ఉండాలి అలాగే

ట్రాక్టర్ ఆర్ సి కూడా మహిళా రైతు పేరు మీదనే ఉండాలి వ్యవసాయ రాయితీపై, బ్యాటరీ స్ప్రేయర్, పవర్ స్ప్రేయర్, రూట్ వేటర్స్, కల్టివేటర్, బ్రష్ కట్టర్ ఈ వ్యవసాయ పనిముట్లను మహిళ రైతులకు అందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని దానికి వ్యవసాయ శాఖ ద్వారా అప్లికేషన్ చేసుకోవాలని అన్నారు ఈ అప్లికేషన్ లో దరఖాస్తు పత్రాలు భూమి పాస్ బుక్ ఆధార్ ట్రాక్టర్ ఆర్ సి బుక్కు లతో అప్లికేషన్ చివరి తేదీ 29 3 2025 లోపల అప్లికేషన్ పెట్టుకోవాలని మరిన్ని వివరాలకు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని ఏవో భాస్కర్ తెలిపారు

# రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా బాగం ఎన్నిక..



**రైతాంగ సమస్యల పరిష్కారమే లక్ష్యం..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 27 (అక్షరంన్యూస్)

ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులుగా తిరిగి బాగం హేమంతరావు ఎన్నికయ్యారు. నిజామాబాద్లో ఈనెల 25, 26, 27 తేదీల్లో జరిగిన రాష్ట్ర మహాసభల్లో హేమంతరావును తిరిగి రెండవ సారి రాష్ట్ర అధ్యక్షునిగా వంవోన ఙె ఎన్నుకుంది. నేలకొండపల్లి మండలం ముటాపురం గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన హేమంతరావు విద్యార్థి, యువజన ఉద్యమాలలో చురుకైన పాత్ర నిర్వహించారు. విద్యార్థి సంఘం (ఏఐఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షునిగా, కార్యదర్శిగా, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షునిగా పని చేసిన హేమంతరావు సుదీర్ఘ కాలం సిపిఐ ఉమ్మడిజిల్లా కార్యదర్శిగా అవశేష ఖమ్మంజిల్లా కార్యదర్శిగా కూడా పనిచేశారు. ప్రస్తుతం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా, జాతీయ సమితి సభ్యులుగా పనిచేస్తున్నారు. రైతాంగ సమస్యలపై ప్రత్యేకించి వ్యవసాయ రంగంపై పూర్తి అవగాహన కలిగిన హేమంతరావు రైతు సంఘం అధ్యక్షునిగా ఎన్నిక కావడం అభినందనీయం. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పక్షాన రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామన్నారు. మోడీ పాలనలో వ్యవసాయ రంగం వివక్షకు గురైందని రైతాంగ ఉద్యమాలను అణిచివేసేందుకు తప్ప సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం లేదని ఆయన ఆరోపించారు. వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధర ప్రకటించడంతో పాటు గిట్టుబాటు ధర కోసం వ్యవసాయోత్పత్తులకు మార్కెటింగ్ కల్పన కోసం వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నేతృత్వంలో పోరాడతామని హేమంతరావు తెలిపారు. ఖమ్మంజిల్లా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు దొండపాటి రమేష్ మిడికంటి వెంకట రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

# గ్రామీణ వైద్యుల వ్యాపార దృష్టి

**ప్రైవేట్ వైద్యుల తీరుతో ఆందోళన**

నిజామాబాద్,మార్చి27(అక్షరంన్యూస్) ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేస్తున్న ఆర్ఎంపిలు ప్రజల ప్రాణాలదీమదకు తెస్తున్నారు.ప్రాథమిక చికిత్సల వరకు వారు బాగానే పనిచేస్తున్నారు. సకాలంలో వైద్యం అందించి ప్రాణాలు కాపాడుతున్నారు. అయితే కాసుల కక్కుర్తితో వచ్చీరాని వైద్యం చేయడం, సమీప ఆస్పత్రుకలు బ్రోకర్లుగా మారి పేదలను వంచిస్తున్నారు. ఇలా తమకు తోచిన విధంగా ప్రైవేట్ డాక్టర్లు దందాలకు తెరలేపారు. వేలాది రూపాయలు వైద్యం పేరిట దోచుకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.


# చిత్రోదయం

## నితిన్‌కు క్షమాపణలు చెప్పిన ఆది పినిశెట్టి



టాలీవుడ్ యూత్ స్టార్ నితిన్ నటించిన తాజా చిత్రం రాబిన్ హుడ్. ఛలో, భీష్మ చిత్రాలను తెరకెక్కించిన వెంకీ కుడుముల ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ఎక్స్‌ట్రార్డీనరి మ్యాన్ తర్వాత నితిన్ తో మరోసారి జత కట్టింది శ్రీలీల. అలాగే ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఈ సినిమాలో క్యామియో రోల్ పోషించనున్నాడు. ఇక కేతిక శర్మ స్పెషల్ సాంగ్ లో సందడి చేసింది. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న రాబిన్ హుడ్ సినిమా మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో నితిన్ సినిమాకు ఆల్ ది బెస్ట్ చెప్పాడు మరో నటుడు ఆది పిని శెట్టి. అదే సమయంలో ఒక విషయంలో తనను క్షమించాలని నితిన్ ను కోరాడు. ఈ మేరకు ఆది పినిశెట్టి చేసిన ట్వీట్ ఇప్పుడు వైరలవుతోంది. గత నెలలో ఆది పినిశెట్టి హీరోగా నటించిన శబ్దం సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇంటెన్స్ హారర్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ సినిమాలో లక్ష్మీ మేనన్ హీరోయిన్ గా నటించింది. ఆకట్టుకునే కథా, కథనాలు, విజువల్స్, బీజీఎమ్ ఇలా శబ్దం సినిమాలో చాలా పాజిటివ్ అంశాలు ఉండడంతో ఆడియెన్స్ ను బాగానే మెప్పించింది. అయితే శబ్దం సినిమా రిలీజ్ టైమ్ లో నితిన్ ఒక ట్వీట్ చేశాడు. ఆది పినిశెట్టితో పాటు శబ్దం మూవీ యూనిట్ కు ఆల్ ది బెస్ట్ చెబుతూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టాడు. అయితే తన సినిమా ప్రమోషన్ల లో బిజీగా ఉన్న ఆది పినిశెట్టి నితిన్ ట్వీట్ కు రిప్లై ఇవ్వలేకపోయాడట. ఈ క్రమంలోనే నితిన్ సినిమా రాబిన్ హుడ్ సినిమా రిలీజ్ నేపథ్యంలో ఆది పినిశెట్టి ట్వీట్ పెట్టాడు. నితిన్ కు సారీ చెబుతూ రిప్లై ఇచ్చాడు. 'ఇంత లేట్ అయినందుకు సారీ. అప్పుడు శబ్దం సినిమా రిలీజ్ టైమ్ లో ఇష్యూ ఉండడం వల్ల సరిగ్గా స్పందించలేకపోయాను. ఇంత లేటుగా రిప్లై ఇస్తున్నందుకు సారీ' అని ట్వీట్ చేశాడు. అలాగే నితన్ రాబిన్ హుడ్ సినిమా యూనిట్ కు ఆల్ ది బెస్ట్ కూడా చెప్పాడు ఆది పినిశెట్టి. ప్రస్తుతం ఈ ట్వీట్ కూడా నెట్టింట వైరలవుతోంది.


## రామ్‌చరణ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పిన సాయిధరమ్‌తేజ్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్ నేడు తన 40వ పుట్టినరోజుని జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనకు సినీ ప్రముఖులంతా సోషల్ మీడియా వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి చరణ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపగా.. తాజాగా సాయిధరమ్ తేజ్ చరణ్‌కి స్పెషల్ బర్త్‌డే విషెస్ తెలిపాడు. 'నీ బండ బావమరిది, బండ ప్రేమ తప్ప ఏమి ఇవ్వగలుగుతాడు.. తీసుకో బావ నా ఈ బండ ప్రేమను' అంటూ ఎక్స్ వేదికగా తన బావ చరణ్‌కి బర్త్‌డే శుభాకాంక్షలు తెలిపాడు. కాగా ఇందుకు సంబంధించిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## ఇంగ్లాండ్ సిరీస్‌కు టీమిండియా కెప్టెన్ గా ఎవరు?

**జస్ప్రీత్ బుమ్రా సారథ్యం వహించే అవకాశం!**




వచ్చే జూన్‌లో ఇండియా ప్రతిష్టాత్మక ఇంగ్లాండ్ పర్యటన చేయబో తోంది. అందులో ఐదు టెస్టులను ఆడబోతోంది. జూన్ 20 నుంచి ప్రారంభమయ్యే ఈ సిరీస్ ద్వారా 2027 ఐసీసీ టెస్టు చాంపియన్ షిప్ ను టీమిండియా మొదలు పెట్టనుంది. అయితే ఇంగ్లాండ్ సిరీస్ కు కెప్టెన్ రోహిత్ శర్మ వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని రోహిత్ సారథ్యంలోనే భారత్ నెగ్గిన నేపథ్యంలో, ఈ సిరీస్ కు కూడా అతడినే కెప్టెన్ గా ఎంపిక చేసే అవకాశముందని సమాచారం. నిజానికి టెస్టుల్లో రోహిత్ ప్రదర్శన అంత బాగా లేదు. అటు ఆటగాడిగా, ఇటు కెప్టెన్ గా తను గతేడాది ఘోరంగా విఫలమయ్యాడు. ముఖ్యంగా తను కెప్టెన్ గా ఉన్నప్పుడే సొంతగడ్డపై 12 ఏళ్ల తర్వాత భారత్ టెస్టు సిరీస్ కోల్పోయింది. న్యూజిలాండ్ 3-0తో ఇండియాను క్లీన్ స్వీప్ చేసింది. అలాగే ఆస్ట్రేలియాలో సిరీస్ ను 3-1తో కోల్పోయింది. దీంతో డబ్ల్యూటీసీ ఫైనల్ కు వెళ్లే అర్హతను భారత్ కోల్పోయింది. అలాగే ప్లేయర్ గాను తాను ఈ సిరీస్ లో ఘోరంగా విఫలమయ్యాడు. కెప్టెన్ గా టీమ్ ను లీడ్ చేస్తూ, ఫామ్ కోల్పోవడంతో సిడ్నీలో జరిగిన ఆఖరి టెస్టులో రోహిత్ తనకుతానుగా తప్పుకున్నాడు.

## వరుస సినిమాలతో హిట్ కొట్టేస్తున్న రష్మిక





- ఒక్కో సినిమాకు రూ.10 కోట్లు
- ఆమె కారు ఖరీదే రూ. 2 కోట్లు

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా.. ప్రస్తుతం వరల్డ్ వైడ్ మారుమోగుతున్న పేరు. యానిమల్, పుష్ప 2 సినిమాతో బ్లాక్ బస్టర్స్ అందుకున్న ఈ బ్యూటీ.. ఇటీవలే ఛావా సినిమాతో మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. దీంతో గత రెండేళ్లలో మూడు పాన్ ఇండియా చిత్రాలకు ఏకంగా రూ.3 వేల కోట్లకు పైగా వసూళు రాబట్టి సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. అంతేకాదు.. ప్రస్తుతం తెలుగుతోపాటు హిందీలోనూ వరుస సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది ఈ అమ్మడు. ఇటీవలే సికందర్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో సల్మాన్ ఖాన్ నటించిన ఈ మూవీకి మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇదిలా ఉంటే.. ఇటీవల పోర్బ్స్ నివేదిక రష్మిక సంపాదనను బయటపెట్టింది. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం.. రష్మిక ఆస్తులు రూ.66 కోట్లకు పైగా ఉన్నట్లు సమాచారం. అలాగే ఒక్కో సినిమాకు దాదాపు రూ.10 కోట్ల వరకు వసూలు చేస్తుందట. ఇదిలా ఉంటే.. సాధారణంగా సినీరంగంలో హీరోహీరోయిన్స్ ఖరీదైన స్వాంకీ కార్లలో దిగడం కొందరు బాలీవుడ్ స్టార్లకు సాధ్యం అని భావిస్తాం.. తాజాగా నేషనల్ క్రష్ సైతం ఖరీదైన కారుకు ఓనర్ అయ్యింది. ఇటీవలే ఆమె మెర్సిడెస్ బెంజ్ ఎస్ 450ని కొనుగోలు చేసింది. ఈ కారు ధర దాదాపు రూ.2 కోట్లకు పైగా ఉంటుందని టాక్. నిజానికి సినీతారలకు ఆటోమొబైల్స్ పట్ల ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. చాలా మంది తారలు రోల్స్ రాయిస్, లంబోర్గినీ, మే బ్యాక్ వంటి ఖరీదైన కార్లలో సందడి చేస్తుంటారు. ఇక ఇప్పుడు రష్మిక సైతం లగ్జరీ కారులో షికారు చేస్తూ ఎక్కడా తగ్గడం లేదు. ప్రస్తుతం రష్మిక గ్యారేజీలో 5 రకాల లగ్జరీ బ్రాండ్ కార్లు ఉన్నాయి. ఈ కార్ల కోసం కోట్లాది రూపాయలను వెచ్చిస్తోంది.

## గేర్ మార్చేసిన ధన్య బాలకృష్ణ



ధన్య బాలకృష్ణ.. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే.. టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీల్లో ఎన్నో చిత్రాల్లో సహాయ నటిగా కనిపించింది. చాలా కాలంగా తెలుగులో కనిపించలేదు. ఇప్పుడు మరోసారి తెలుగులో సినిమా చేసి మెప్పించనుంది. ధన్య బాలకృష్ణ నటించిన బాపు సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ధన్య బాలకృష్ణ ఎక్కువగా సైడ్ రోల్స్ చేసింది. పేరుకు సైడ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించినా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది నటి ధన్య బాలకృష్ణ. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, సాఫ్ట్‌వేర్ సుధీర్ వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుందీ ముందుగుమ్మ. నటన, అందంతో ఆకట్టుకుంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంటుంది. వరుస అవకాశాలను సొంతం చేసుకుంటూ దూసుకెళుతోంది. తెలుగులో సాఫ్ట్ వేరు సుధీర్, నేను శైలజ, రాజు గారి గది, కార్బన్ వంటి చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకుంది. అటు వెండితెరపైనే కాకుండా డిజిటల్ ప్లాట్ ఫాంలోనూ పలు వెబ్ సిరీస్ చేస్తూ రాణిస్తోంది. అలాగే సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉంటుంది ఈ చిన్నది తాజాగా దాన్యబాలకృష్ణ ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ధన్య బాలకృష్ణ ఫోటోల పై నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. హీరోయిన్స్ ను మించిన అందం మీది అంటూ కుర్రాళ్ళు కామెంట్స్ చేస్తున్నారు.

## ఎన్టీఆర్‌తో తెలుగులో మాట్లాడిన జపాన్ అభిమాని



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర ప్రమోషన్స్‌లో బిజిగా ఉన్న విషయం తెలిసిందే. ఈ చిత్రం జపాన్‌లో మార్చి 28న గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్స్ కోసం జపాన్ వెళ్లిన తారక్ అక్కడి మీడియాతో ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు. అయితే ప్రమోషన్స్ అనంతరం అభిమానులను కలుసుకున్న తారక్‌కి ఒక లేడి అభిమాని షాక్ ఇచ్చింది. ఆమె తారక్ వద్దకి వచ్చి.. తారక్ అన్న నేను ఆర్‌ఆర్‌ఆర్ సినిమా చూసి తెలుగు నేర్చుకున్నాను. నేను మీతో తెలుగులో మాట్లాడలని రెండు ఏండ్ల నుంచి ఈ తెలుగు బుక్‌ని పట్టుకుని తిరుగుతున్నాను. మీరు నా లైఫ్‌కి స్ఫూర్తి.. అని ఆమె చెప్పాగా.. తారక్ మాట్లాడుతూ.. మీరు మా అందరికీ పెద్ద స్ఫూర్తి అంటూ ఆ అభిమానికి ఆటోగ్రాఫ్‌ని ఇచ్చిన వీడియోను పంచుకున్నాడు. నేను జపాన్ వెళ్లిన ప్రతిసారి నాకు అందమైన జ్ఞాపకాలను అందిస్తుంది. కానీ ఈసారి పరిస్థితి కాస్త భిన్నంగా ఉంది. ఒక జపనీస్ అభిమాని నాతో సినిమా చూసిన తర్వాత తెలుగు నేర్చుకున్నానని చెప్పడం నన్ను నిజంగా కదిలించింది. సినిమా, భాషల పట్ల ప్రేమికుడిగా ఉన్న నాకు, ఒక సినిమా రెండు సంస్కృతుల మధ్య సేతువుగా పనిచేసి, ఒక అభిమానిని ఒక కొత్త భాష నేర్చుకునేలా ప్రేరేపించడం అనేది నేనెన్నటికీ మరచిపోలేని విషయం. భారతీయ సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రయాణిస్తూ ఇలాంటి అద్భుతాలను సృష్టిస్తుండటం మరోసారి దాన్ని జరుపుకోవడానికి కారణం అయింది. జపనీస్ అభిమాని నాతో తెలుగులో మాట్లాడినప్పుడు, ఆమె కళ్లలో పట్ల ఉన్న ఆరాధన.. తెలుగు భాష పట్ల ఆమె చూపిన అంకితభావం నన్ను ఆశ్చర్యంలో ముంచెత్తాయి. ఒక సినిమా కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా, భాషలను, సంస్కృతులను కలపడానికి ఇంతటి శక్తిని కలిగి ఉంటుందని ఆ క్షణంలో నేను గ్రహించాను. ఇది నా జపాన్ పర్యటనలోనే అత్యంత ప్రత్యేకమైన అనుభవంగా మిగిలిపోయిందంటూ తారక్ రాసుకోచ్చాడు.

## పని రాక్షసుడు చిరంజీవి : జేడీ చక్రవర్తి




మెగాస్టార్ చిరంజీవి స్వయంకృషితో టాప్ హీరోగా ఎదిగారు. ఎంత ఎదిగిన ఒదిగి ఉండడం ఆయన మనస్తత్వం. ఎప్పుడు కూడా పెద్దగా వివాదాల జోలికి వెళ్లరు. తనని ఎవరైన పొగడడమే తప్ప విమర్శించడం అనేది ఉండదు. చిరంజీవిపై చెత్త చెత్త వార్తలు వస్తే.. మెగా ఫ్యాన్స్ అస్సలు సహించరు. అయితే ఓ సారి గులాబి హీరో జేడి చక్రవర్తి ..చిరంజీవి పెద్ద దుర్మార్గుడు.. రాక్షసుడని సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలకి సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. జేడీ చక్రవర్తి ఓ మెగా అభిమాని . ఆయన హార్డ్ కోర్ ఫ్యాన్. ఆర్జీవీ గ్యాంగ్‌లో జేడీ చక్రవర్తి ఉన్నా కూడా.. అతనికి ఎవరిపైన ప్రేమ, అభిమానం ఉంటే వ్యక్తపరిచే విధానం వేరేలా ఉంటుంది. అప్పట్లో అలీతో సరదాగా షోలో జేడీ చక్రవర్తి మాట్లాడిన మాటలు ఇప్పుడు నెట్టింట్లో ట్రెండ్ అవుతున్నాయి. చిరంజీవి ఎంత కష్టపడతాడు అని చెప్పడానికి జేడీ చక్రవర్తి కొన్ని పరుష పదాలని ఉపయోగించాడు. ఘరానా మొగుడు సినిమా షూటింగ్ టైంలో జరిగిన సంఘటనని గుర్తు చేసుకుంటూ వారంకి పైగా రోజూ షూటింగ్ జరుగుతోందట. అందరూ వస్తున్నారు.. పోతోన్నారు కానీ.. చిరంజీవి మాత్రం షాట్ అయిపోయిన తర్వాత కూడా పక్కనే ఉన్న అంబాసిడర్ కార్లో పడుకుంటున్నాడట. అప్పట్లో కార్‌వ్యాన్స్ ఉండవు కాబట్టి మేకప్ రూమ్‌లో పడుకునేవారు. అయితే నేను చిరంజీవి గారిని కార్లో ఎందుకు పడుకున్నారు అని అభిమానిగా ఉండబట్టలేక అడిగాను. అప్పుడు ఆయన సమాధానం ఇస్తూ.. నేను ఒక వేళ మేకప్ రూంలో రెస్ట్ తీసుకుంటే.. నన్ను చిత్రయూనిట్ పిలవదు.. అందుకే ఇక్కడ పడుకున్నాను.. ఇక్కడ ఉంటే డైరెక్టర్ షాట్ రెడీ అంటే నాకు వినిపిస్తుంది.. నేను వెంటనే వెళ్లొచ్చు అని చెప్పారు. ఆయన అంత పని రాక్షసుడు.. దుర్మార్గుడు అంటూ చిరు పడే కష్టం గురించి చాలా గొప్పగా చెప్పుకొచ్చాడు జేడీ. ఇక జ్వాల సినిమా టైంలోనూ రాళ్లు పగిలే ఎండలోనూ ఎంతో కష్టపడ్డారని, చర్మం కూడా కమిలిపోయిందని అన్నారు. జేడీ గతంలో చేసిన కామెంట్స్‌ని ఇప్పుడు మెగా అభిమానులు నెట్టింట్లో ట్రెండ్ చేస్తున్నారు.

# క్రీడోదయం

## విక్రమ్ సినిమాకు ప్రమోషన్ నిల్

**ఆశాజనకంగా లేని కలెక్షన్లు**



చియాన్ విక్రమ్ తమిళ హీరో అయిన తెలుగులోను ఆయనకి విపరీతమైన ఫాలోయింగ్ ఉంది. విక్రమ్ సినిమాలని ప్రేక్షకులు ఎంతో ఆదరిస్తుంటారు. అయితే అపరిచితుడు తరువాత మళ్లీ విక్రమ్ ఆ రేంజ్ సక్సెస్ చూడలేకపోతోన్నాడు. ఇటీవల విక్రమ్ చేసిన ప్రయోగాలన్నీ కూడా విఫలం అయ్యాయి. తంగలాన్ అంటూ విచిత్ర ప్రయోగం చేసి చాలా కష్టపడ్డాడు. కాని ఆ సినిమాకి రావల్సినంత గుర్తింపు రాలేదు, మూవీ కూడా సక్సెస్ కాలేదు. అయితే తాజాగా విక్రమ్ హీరోగా అరుణ్ కుమార్ వీర ధీర శూరన్ అనే చిత్రాన్ని తెరకెక్కించారు. తెలుగులో వీర ధీర శూర అనే టైటిల్‌తో వచ్చింది. అయితే ఈ రోజు ఉదయం థియేటర్లలో విడుదల కావలసిన ఈ సినిమాకు ఢిల్లీ హైకోర్టు షాక్ ఇచ్చింది. విడుదలపై మధ్యంతర నిషేధం విధించడంతో ఉదయం 9 గంటలకు పడాల్సిన షోలు అన్నీ క్యాన్సిల్ అయ్యాయి. 'వీర ధీర శూర పార్ట్ 2' చిత్రాన్ని హెచ్.ఆర్ పిక్చర్స్ పతాకం మీద రియా శిబు ప్రొడ్యూస్ చేయగా, ఈ మూవీ రిలీజ్ మీద స్టే కోరుతూ ముంబైకు చెందిన ప్రొడక్షన్ కంపెనీ బీ4యు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. చిత్ర నిర్మాణ సంస్థ తమకు శాటిలైట్ హక్కులను విక్రయించిందని, అయితే ఒప్పందం ప్రకారం విడుదలకు ముందు సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ (ఓటిటి) హక్కులను విక్రయించకూడదు. కాని దానిని ఉల్లంఘిస్తూ నిర్మాత డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్ అమ్మేశారని తమ పిటిషన్ లో పేర్కొంది.దీంతో మూవీ రిలీజ్ మీద మధ్యంతర నిషేదం విధించింది. పివిఆర్, ఐనాక్స్ వంటి మల్టీప్లెక్స్ స్క్రీన్లలో ఉదయం 9 గంటలకు షెడ్యూల్ చేసిన షోలు అన్నిటినీ క్యాన్సిల్ చేశారు. ఓవర్సీస్‌లో షోలు కూడా పడాల్సి ఉంది. కానీ అక్కడ షోలు క్యాన్సిల్ అయ్యాయ్ అని సమాచారం. గురువారం వీరధీరశూర పార్ట్ 2 రిలీజ్ కాగా, బుకింగ్స్ ఏ మాత్రం ఆశాజనకంగా లేవు. ప్రమోషన్లు కూడా అంతగా జరగలేదు. ఒక రోజు విక్రమ్ టీమ్ వచ్చి మీడియాని కలిసి, ప్రెస్ మీట్ పెట్టి ఇంటర్వ్యూలు ఇచ్చి వెళ్లిపోయారు. తమిళంలో కూడా బుకింగ్స్ అంతగా ఏమి లేవు. వీర ధీర శూర సినిమా వస్తున్నట్టుగా మాకు తెలీదే అంటూ కొంత మంది సెటైర్లు కూడా వేస్తున్నారు. ఢిల్లీ హైకోర్టు షాక్ ఇవ్వడానికి ముందు కూడా ఎర్లీ మార్నింగ్ షోస్ టికెట్స్ కొన్నవారే కరువయ్యారు. అసలు విక్రమ్ మూవీకి ఎందుకు ఇలాంటి పరిస్థితి వచ్చింది అని అందరు ముచ్చటించుకుంటున్నారు.




## సన్‌రైజర్స్‌ను అడ్డుకోవడానికి ప్రత్యర్థులకు ఆకాశ్ చోప్రా సూచనలు

గత ఐపీఎల్ సీజన్ నుంచి సర్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు అన్‌స్టాపబుల్‌గా దూసుకెళ్తోంది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసిన్, నితీశ్ కుమార్ రెడ్డి వంటి ప్లేయర్లు 2024లో అద్భుతంగా రాణించారు. అయితే ఇప్పుడు స్టార్ హిట్టర్? ఇషాన్ కిషన్ రాకతో జట్టు మరింత ప్రమాదకరంగా తయారైంది. 2025 సీజన్?లో తొలి మ్యాచ్‌లోనే రాజస్థాన్? రాయల్స్?ను చిత్తు చేసింది ఎస్‌ఆర్‌హెచ్. రాయల్స్‌కు 286/6 టార్గెట్ హైదరాబాద్ ఇచ్చింది. ఈ జట్టులోని టాప్‌ఆరుగురు ప్లేయర్లు 200 లేదా అంతకంటే ఎక్కువ స్ట్రైక్? నమోదు చేశారు.

ఇషాన్ కిషన్ 47 బంతుల్లో 106 పరుగులు సాధించగా, ట్రావిస్ హెడ్ 31 బంతుల్లో 67 పరుగులు చేశాడు. అభిషేక్ (24), హెన్రిచ్ (34), నితీష్ (30), అనికేత్ వర్మ (7) దూకుడుగా బ్యాటింగ్ చేశారు. రాజస్థాన్ ఎంత ప్రయత్నించినా 242/6 స్కోరు చేసి 44 పరుగుల తేడాతో మ్యాచ్‌ను కోల్పోయింది. గురువారం లఖ్?నవూ సూపర్ జెయింట్స్?తో మ్యాచ్? జరుగుతున్న నేపథ్యంలో సన్?రైజర్స్?పై భారత్? మాజీ క్రికెటర్? ఆకాశ్? చోప్రా ఆసక్తికరవ్యాఖ్యలు చేశాడు. ఎస్?ఆర్?హెచ్? బ్యాటర్లపై స్ట్రైక్? రేటుపై ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. సన్?రైజర్స్?ను అడ్డుకోవడానికి ప్రత్యర్థులకు పలు సూచనలు చేశాడు. "ఎవరు అలా (క్రికెట్) ఆడతారు? ఆ జట్టు బ్యాటర్ల స్ట్రైక్ రేట్ల గురించి సన్?రైజర్స్ ఓ వీడియోను అప్‌లోడ్ చేసింది. వారిలో ఒక్కరికి కూడా 200 కంటే తక్కువ స్ట్రైక్ రేట్ లేదు. వారందరూ 200 మార్కును తాకుతున్నారు. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేయడం %బూా+%కి మంచిది. ఎల్?ఎస్?జీ పరుగులు చేసి ఎస్?ఆర్?హెచ్?పై ఒత్తిడి పెంచాలి. సన్?రైజర్స్?ను పరీక్షించగల ఏకైక మార్గం అదే. ఎందుకంటే వారు ముందుగా బ్యాటింగ్ చేస్తే, మీకు ఎలాంటి అవకాశం ఇవ్వరు" అని అన్నాడు.

## ఇండియా-ఏ తరఫున ఆడనున్న కోహ్లీ, రోహిత్ శర్మ!

టీమిండియా ఆటగాళ్లంతా ప్రస్తుతం ఐపీఎల్‌తో ఫుల్ బిజీగా ఉన్నారు. ప్రతీ రోజు మ్యాచ్‌తో క్రికెట్ ఫ్యాన్స్ కూడా ఐపీఎల్ ఫీవర్‌తో ఊగిపోతుండగా.. మరోవైపు బీసీసీఐ ఓ షాకింగ్ నిర్ణయం తీసుకుంది. టీమిండియా స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను ఇండియా-ఏ తరఫున ఆడాల్సిందిగా కోరే ఆలోచనలో బీసీసీఐ ఉన్నట్లు సమాచారం. అదేంటి.. ఈ దిగ్గజ క్రికెటర్లు ఎందుకు ఇండియా-ఏ జట్టు తరఫున ఆడాలి? అని అనుకుంటున్నారా? అందుకు ఓ కారణం ఉంది. ఐపీఎల్ ముగిసిన తర్వాత టీమిండియా ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల లాంగ్ సిరీస్ ఆడేందుకు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. జూన్ 20 నుంచి ఈ టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది. 2025-27 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్ ఈ సిరీస్ నుంచి ప్రారంభం అవుతుంది. డబ్ల్యూటీసీ సైకిల్‌లో ఎంతో కీలకమైన ఈ సిరీస్‌లో టీమిండియా ఎలాగైన మంచి ప్రదర్శన చేయాలని బీసీసీఐ భావిస్తోంది. అందుకోసమే ఈ సిరీస్ కోసం భారత ఆటగాళ్లను రెడీ చేసేందుకు బీసీసీఐ ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే ఈ సిరీస్‌కు ముందు, ఇండియా-ఏ జట్టును మే 30 నుండి రెండు టూర్ మ్యాచ్‌ల కోసం ఇంగ్లండ్ కు పంపనుంది. మొదటి నాలుగు రోజుల మ్యాచ్ మే 30 నుండి కాంటర్‌బరీలోని సెయింట్ లారెన్స్‌లోని స్పిట్‌ఫైర్ గ్రౌండ్‌లో జరుగుతుంది.

రెండవ మ్యాచ్ ఒక వారం తర్వాత జూన్ 6న నార్తాంప్టన్‌లోని కౌంటీ గ్రౌండ్‌లో ప్రారంభం కానుంది. ఈ రెండింటిలో తొలి మ్యాచ్‌లో ఇండియా-ఏ జట్టులో సీనియర్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఉండే ఛాన్స్ ఉంది. రెడ్ బాల్ క్రికెట్‌లో గత కొంతకాలంగా ఈ సీనియర్ క్రికెటర్లు సరైన ప్రదర్శన చేయలేదు. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కోహ్లీ ఒక సెంచరీ చేసినప్పటికీ.. పెద్దగా ప్రభావం చూపలేదు. కేవలం 23.75 యావరేట్‌తో బ్యాటింగ్ చేశాడు. ఇక రోహిత్ అయితే దారుణంగా విఫలం అయ్యాడు. ఒక మ్యాచ్‌కు తనే స్వయంగా దూరంగా ఉన్నాడు. వీరిద్దరూ ఇంగ్లండ్ సిరీస్‌లో ఎంతో కీలకం. వీరిని ఫామ్‌లోకి తీసుకొచ్చేందుకే బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు



తెలుస్తోంది. అయితే ఐపీఎల్ ప్లే ఆఫ్స్ 20, 21, 23 తేదీల్లో జరగనున్నాయి. అలాగే ఫైనల్ మే 25న జరుగుతోంది. ఒక వేళ ముంబై, ఆర్సీబీ ఫైనల్‌కు చేరితే.. రోహిత్, కోహ్లీ బిజీ షెడ్యూల్‌తో తీవ్ర ఇబ్బంది పడే అవకాశం ఉంది. మరి దీన్ని బీసీసీఐ ఎలా పరిష్కరిస్తుందో చూడాలి.

## బీసీసీఐకి బిగ్ షాక్ తగలబోతోందా?

**ఆదాయంలో భారీగా కోత విధించనున్న ఐసీసీ!!**

ప్రపంచంలోనే సంపన్నమైన బోర్డు భారత క్రికెట్ నియంత్రణ మండలి. ఇప్పుడు బీసీసీఐకి బిగ్ షాక్ తగలబోతోంది. ఇకనుంచి ప్రతిఏటా అంతర్జాతీయ క్రికెట్ మండలి నుంచి వచ్చే ఆదాయం భారీగా తగ్గిపోనుంది. వరల్డ్ క్రికెట్ సంఘం ఒత్తిడి మేరకు బీసీసీఐ తాను అందుకుంటున్న సింహ బాగం వాటాను కోల్పోతుంది. ప్రపంచ క్రికెట్లో ఆదాయ పంపిణీలో అసమానతలు ఉన్నాయని..ధనిక బోర్డుకు వచ్చే వాటాను తగ్గించుకోవాలని ప్రపంచ క్రికెట్ సంఘం ఈ మధ్యే ఐసీసీకి సూచన చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బీసీసీఐకి సమర్పిస్తున్న 40శాతం వాటాను 10శ్శానికి తగ్గించుకోవాలని సూచించింది డబ్ల్యూసీఏ. అయితే ఈ విషయంపై ఐసీసీ చైర్మన్ జైషా, పాలక మండలి ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఐసీసీ తర్వాత ప్రపంచ క్రికెట్లో బీసీసీఐ పెద్దన్నలా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఈ మధ్యే పాకిస్తాన్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా మ్యాచులను దుబాయ్ లో నిర్వహించడంపై విమర్శలు కూడా వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆదాయ అసమానతల గురించి బీసీసీఐ వాటా 30శాతం తగ్గించడం గురించి ప్రపంచ క్రికెట్ సంఘం సూచన చేయడం బీసీసీఐకి ఇప్పుడు మరింత తలనొప్పిగా మారనుంది. 2023లో దాని ఆదాయ నమూనాను సవరించింది. భారత క్రికెట్ నియంత్రణ మండలి (%దీజజ×%) 2024 నుండి 2027 వరకు ఏటా %వి%230 మిలియన్లు (రూ. 1960 కోట్లు) అందుకుంటుంది. అది %×జజ% వార్షిక ఆదాయం %వి%600 మిలియన్లు (రూ. 5140 కోట్లు)లో దాదాపు 38.50% అవుతుంది. ఆ సమయంలో ఈ చర్యను చాలా మంది విమర్శించారు. మొత్తం 11 మందిలో మరే ఇతర పూర్తి స్థాయి సభ్యునికి కూడా రెండంకెల వాటా లభించలేదు కాబట్టి. 90 కంటే ఎక్కువ మంది అసోసియేట్ సభ్యులు సంవత్సరానికి దాదాపు %వి%67.50 మిలియన్లు (రూ. 578 కోట్లు) పొందుతారు. ఐసిసి ఆదాయ వాటాను తగ్గించి, నిర్మాణాత్మక మార్పులు చేయాలని డబ్ల్యుసిఎ తెలిపింది.



%జుూాచీఎతీఱఎఱఅటశీ% ప్రకారం, %ఔజూా, ×జజ%ని %దీజజ×% ఆదాయ వాటాను 40% (ఖచ్చితంగా 38.50) నుండి 10%కి తగ్గించాలని కోరుతోంది. వారు ప్రస్తుత నమూనాను అధ్యయనం చేశారు. %×జజ% ఉత్పత్తి చేసే మొత్తం ఆదాయంలో 70% సంవత్సరంలో కేవలం మూడు నెలల్లోనే సంపాదిస్తున్నట్లు కనుగొన్నారు. ఇంకా, బిగ్ 3 (భారతదేశం, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా) దేశాలు మొత్తం ఆదాయంలో 83% పంచుకున్నాయని వారు తెలిపారు. ఐసిసి ఆటను ఎలా చూస్తుందో ఆధునీకరించే తాత్కాలిక స్వతంత్ర ప్రపంచ సంస్థను ఏర్పాటు చేయాలని వారు సూచిస్తున్నారు. టెస్ట్‌లలో మాత్రమే కాకుండా అంతర్జాతీయ క్రికెట్‌లోని ఇతర ఫార్మాట్లలో కూడా ప్రమోషన్, బహిష్కరణ వ్యవస్థను తీసుకురావాలని %ఔజూా% కోరుకుంటోంది. ఐసిసి కూడా అదే చేయాలని కోరుకుంటుందని చర్చలు జరిగాయి.

## మెరుపు ఇన్నింగ్స్‌తో విజృంభించిన డికాక్?

ఐపీఎల్ 2025లో భాగంగా బుధవారం రాజస్థాన్ రాయల్స్?తో జరిగిన ఉత్కంఠ పోరులో కోల్‌కతా నైట్‌రైడర్స్ విజయం సాధించింది. జట్టు 8 వికెట్ల తేడాతో రాజస్థాన్‌ను చిత్తు చేసింది. రాజస్థాన్? విధించిన 152 లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్?కతా సునాయాసంగా టార్గెట్?ను ఛేదించింది. క్వింటన్ డికాక్ (97 నాటౌట్‌బీ 61 బంతుల్లో 8ఐ4, 6ఐ6) సూపర్? ఇన్నింగ్స్‌తో లక్ష్యాన్ని 17.3 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. కాగా రాజస్థాన్?కు వరుసగా ఇది రెండో ఓటమి. రాయల్స్ ఇన్నింగ్స్ సాగిన తీరు చూస్తే ఛేదనలో కోల్‌కతా కూడా కష్టపడుతుంది అని అనిపించింది. కానీ డికాక్ రాజస్థాన్‌కు ఆ అవకాశం ఇవ్వలేదు. సునీల్ నరైన్ అనారోగ్యం బారిన పడడం వల్ల ఈ మ్యాచ్‌లో ఆడిన మొయిన్ అలీ ఓపెనింగ్‌లో డికాక్‌తో జట్టు కట్టాడు. కానీ ఈ ఇంగ్లిష్ ఆల్‌రౌండర్ నరైన్‌లా బ్యాట్ ఝుళిపించలేకపోయాడు. తీవ్రంగా తడబడ్డ మొయిన్ (5) రనౌటై వెనుదిరిగాడు. రహానె (18) సైతం ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. అయినా నైట్‌రైడర్స్‌కు ఏమాత్రం ఇబ్బంది కలగలేదు.

మ్యాచ్‌లో మిగతా బ్యాటర్లు ఇబ్బంది పడ్డ పిచ్‌పై డికాక్ అలవోకగా భారీ షాట్లు బాదాడు. పేసర్లు, స్పిన్నర్లు అని తేడా లేకుండా అందరి బౌలింగ్‌లో ఫోర్లు, సిక్సర్లు కొట్టాడు. 35 బంతుల్లో అర్ధశతకం సాధించిన డికాక్ తర్వాత ఇంకా దూకుడుగా ఆడాడు. నాలుగో స్థానంలో 'ఇంపాక్ట్ ప్లేయర్'గా వచ్చిన రఘువంశీ (22 నాటౌట్) నుంచి డికాక్‌కు చక్కటి సహకారం అందడం వల్ల కోల్‌కతా ఛేదన సాఫీగా సాగిపోయింది. ఈ జోడీ మూడో వికెట్‌కు 83 పరుగులు జోడించింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 151 పరుగులు చేసింది. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ 28 బంతుల్లో ం5 ఫోర్లతో 33 రన్స్ చేసి టాప్ స్కోరర్?గా నిలిచాడు. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (29బీ 24 బంతుల్లో 2%ఇ4, 2ఇ%6), సంజు శాంసన్ (13బీ 11 బంతుల్లో 2%ఇ%4) పరుగులు చేశారు. కెప్టెన్ రియాన్ పరాగ్ (25బీ 15 బంతుల్లో 3%ఇ%6) దూకుడుగా ఆడినప్పటికీ క్రీజులో ఎక్కువ సేపు నిలదొక్కుకోలేకపోయాడు. నితీశ్ రాణా (8), వానిందు హసరంగ (4), శుభమ్ దూబె (9) పరుగులు మాత్రమే చేశారు. జోఫ్రా ఆర్చర్ (16బీ 7 బంతుల్లో 2%ఇ%6) పోరాటంతో స్కోర్? 150 దాటింది. కోల్‌కతా బౌలర్లలో వరుణ్ చక్రవర్తి, మొయిన్ అలీ, వైభవ్ అరోరా, హర్షిత్ రాణా తలో రెండు వికెట్లు పడగొట్టారు. స్పెన్సర్ జాన్సన్‌కు ఒక వికెట్ దక్కింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609